epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక
SAMAYAM
సంపుటి: 19 | సంచిక: 105 | ఎడిటర్ : విక్రం కుమార్ | ఆదివారం 8 ఫిబ్రవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

## మలేసియాలో త్వరలో
# కొత్త కాన్సులేట్

- కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
- ఘనంగా స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

4



మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమిత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు.



మున్సిపల్ ఎన్నికల్లో గెలిచేది మళ్లీ కాంగ్రెస్ పార్టీయేనని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మీరిచ్చిన అధికారంతో అభివృద్ధి పనులు చేస్తున్నామని అంటూ.. వికారాబాద్, తండూర్, పరిగి ప్రాంతాలకు గోదావరి జలాలను తరలిస్తామన్నారు. ఇందుకు మంత్రి శ్రీధర్ బాబే సాక్ష్యం అని హామీ ఇచ్చారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని ఆరోపణలు చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో
# విజయం మాదే
### మరో మూడేళ్లు అధికారంలో ఉండేది మేమే

**అభివృద్ధి చేస్తున్నాం.. ఇంకా చేసి చూపిస్తాం**

- వికారాబాద్, పరిగి, తాండూర్‌కు గోదావరి నీళ్లు పారిస్తాం
- కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కూలేశ్వరంగా మారింది
- బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొట్టండి
- వికారాబాద్ జిల్లా పర్యటనలో సీఎం రేవంత్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నారాయణపూర్‌లో నిర్వహించిన ప్రజాపాలన-ప్రగతిబాట బహిరంగ సభ పాల్గొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంజూరైన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును కేసీఆర్ తన స్వార్థం కోసం అటకెక్కించారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రంగారెడ్డి జిల్లాకు 3 టీఎంసీల గోదావరి జలాలను అందిస్తే లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చేవేనని, కానీ కేసీఆర్ నిర్లక్ష్యం వల్ల జిల్లా రైతాంగం బలైపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ లక్ష కోట్లు వెచ్చించి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం మూడు ఏళ్లలోనే 'కూలేశ్వరం'గా మారిందని, ఆ ప్రాజెక్టు నిధులతో ఆయన కుటుంబ సభ్యులు ఫామ్ హౌసులు కట్టుకుని వ్యాపారాలు చేసుకున్నారని ఆరోపించారు. తాండూరు, పరిగి, వికారాబాద్ ప్రాంతాలను గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.స్వయం సహాయక సంఘాల మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలపై విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను, తప్పులను సరిదిద్దుకుంటూ తమ ప్రభుత్వం రాష్ట్ర ప్రగతి

మిగతా 2 లో

## క్వాంటమ్ వ్యాలీ దేశానికి
# గేమ్ ఛేంజర్



డిసెంబరు నాటికి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ రానుందన్న చంద్రబాబు

5

## సిద్దిపేటలో సంచరిస్తున్న పెద్దపులి

2



## సోషల్ మీడియాలో
# విద్యార్థుల గోడు
### కదిలిపోయిన పవన్ కల్యాణ్

బురద రోడ్డు వీడియో చూసి 86 లక్షలు మంజూరు
కూటమి ప్రభుత్వంలో ఉదయగిరిలో 55 కోట్ల రోడ్ల పనులు



"పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు వీడియోలో చేసిన విన్నపం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు.

2



2

## గోదావరి జలాలపై
# పేచీ లేదు

ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్

## బీజేపీ, బీఆర్ఎస్ మధ్య
# నక్కజిత్తుల రాజకీయం



3

- బండి సంజయ్ తన భార్య కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతాడు..
- కరీంనగర్ రాజకీయ గేమ్ మార్చే శక్తి ఎంఐఎంకే ఉంది..
- ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ



## అగ్ని ప్రమాదంపై
# కేటీఆర్ అనుమానం

ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కేటీఆర్

2

## హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో
# భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు

2






## అగ్ని-3 పరీక్ష
# సక్సెస్

భారత అమ్ములపొదిలో మరో అస్త్రం
చాందీపూర్ వేదికగా సత్తా చాటిన స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్
3 వేల కి.మీ. పరిధి లక్ష్యాల ధ్వంసం
బ్రహ్మోస్ నుంచి అగ్ని-5 వరకు విస్తృత శ్రేణి క్షిపణులు సిద్ధం

3

# ఏయ్ ఒవైసీ..
## కరీంనగర్ నా అడ్డా

కరీంనగర్‌పై ఎగిరేది కాషాయ జెండానే!
కేంద్ర మంత్రి బండి మాస్ వార్నింగ్



3



# గోదావరి జలాలపై పేచీ లేదు

**ఎన్నికల ప్రచారంలో మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్**

**మంచిర్యాల,ఫిబ్రవరి7 :** గోదావరి జలాల విషయంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఎలాంటి గొడవలు లేవని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాగజ్‌నగర్‌లో జరిగిన సభలో పాల్గొన్న ఫడ్నవీస్.. గోదావరి జలాలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.. మేం నీళ్లు ఇవ్వడం వల్లే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది. మాకు నష్టం జరిగినా నీళ్లు ఇస్తున్నామన్నారు. అందరూ బాగుండాలనే సంకల్పంతో బీజేపీ ముందుకు సాగుతోంది. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ప్రధానిమోదీ పాలనలో పట్టణాల అభివృద్ధికి కేంద్రం నేరుగా నిధులు మంజూరు చేస్తోందన్నారు ఫడ్నవీస్. స్మార్ట్, అమృత్ పథకాలతో పట్టణాలను అభివృద్ధి చేస్తోందన్నారు.పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధికి ప్రధాని అధికంగా నిధులు ఇస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని పిలుపునిచ్చారు మహారాష్ట్ర సీఎం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు ధనిక రాష్ట్రంగా ఉంది.. ఇప్పుడు అప్పుల పాలయ్యింది.. బీఆర్ ఎస్, కాంగ్రెస్ లు తెలంగాణను అప్పుల పాలు చేశాయన్నారు. పైసా లేకుండా రాష్ట్రాన్నిఎలా అభివృద్ధి చేస్తారంటూ ప్రశ్నించారు. రాష్ట్ర ఖజానాను లూటీ చేసి అవినీతిపాలనతో అప్పుల్లోకి నెట్టారని విమర్శించారు. ఎన్నో కలలతో ఏర్పాటైన తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

**బస్తర్ జిల్లాలో లొంగిపోయిన 51మంది మావోలు**




**రాయపూర్,ఫిబ్రవరి 7 :** మావోయిస్టులకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ జిల్లా బస్తర్ డివిజన్‌లో 51 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిపై రూ.1.61 కోట్ల రివార్డు ఉంది. వీరంతా బస్తర్ ఎస్పీ జితేందర్ యాదవ్ సమక్షంలో శనివారంనాడు లొంగిపోయారు. బస్తర్ జిల్లా ప్రధాన కార్యాలయమైన జగదల్‌పూర్‌లో బస్తర్ పాండుమ్ 2026 ఫెస్టివల్ ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కేంద్ర మంత్రి అమిత్‌షా రాయపూర్ వచ్చిన రోజునే ఇంత పెద్దసంఖ్యలో మావోయిస్టులు లొంగిపోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ÷ూగా, జిజాపూర్ జిల్లాలో 20 మంది మహిళా క్యాడర్‌తో సహా 30 మంది మావోయిస్టులు లొంగిపోయారని, మరో 21 మంది సుక్మా జిల్లాలో లొంగిపోయారని ఎస్పీ సుందరరాజ్ తెలిపారు. వీరిలో 14 మంది మహిళా క్యాడర్ ఉన్నారని చెప్పారు. లొంగిపోయిన మావోయిస్టుల నుంచి కా÷-డ్గ÷క్స్ వైర్‌లు, జెలటిన్ స్టిక్‌లో స్వాధీనం చేసుకున్నామన్నారు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 50 వేల తక్షణ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పునరావాస చర్యలతో స్వచ్ఛందంగా వీరంతా లొంగిపోయినట్టు చెప్పారు. కాగా, తక్కిన మావోయిస్టు క్యాడర్ కూడా హింసను విడనాడి జనజీవన స్రవంతిలో కలవాలని, వారికి భద్రత, గౌరవంగా జీవించేందుకు అవసరమైన పునరావసం కల్పిస్తామని సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ కోరారు.

# సిద్దిపేటలో సంచరిస్తున్న పెద్దపులి



**సిద్దిపేట, ఫిబ్రవరి 7:** సిద్దిపేట జిల్లాలోని ధూళిమిట్ట మండలం కూటిగల్, భైరన్‌పల్లి శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మద్దూర్ మండలం లద్నూర్, అమ్మాపూర్ గ్రామాల్లో పులి.. లేగ దూడలపై దాడిచేసి చంపడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు.. పులి పాదముద్రలను పరిశీలించారు. పులి పాదముద్రల ఆధారంగా యాదాద్రి జిల్లా నుంచి సిద్దిపేటలోకి ప్రవేశించినట్లు గుర్తించారు. దూల్మిట్ట, మద్దూర్ మండలాల ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, సాయంత్రం వేళ బయటకు రావొద్దని హెచ్చరించారు. ప్రస్తుతం పాదముద్రల ఆధారంగా పులి జాడ కోసం అధికారులు అన్వేషిస్తున్నారు.

# ఔటర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు మృతి..మరికొందరికి గాయాలు**

**సంగారెడ్డి,ఫిబ్రవరి7 :** ఔటర్ రింగ్రోడ్డుపై జరిగిన ఘోర ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందారు. పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై ఈ రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మౌనిక(36), నవీన్ (30) అక్కడికక్కడే మృతిచెందగా.. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంలో హరిప్రసాద్, హర్ష, అమృత, సుశ్రుతకు తీవ్రంగా గాయాలయ్యాయి. వీరంతా బౌరంపేట సింహపురి కాలనీవాసులుగా గుర్తించారు. వాహనదారులు, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు పోలీసులు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. క్షతగాత్రులను పటాన్ చెరులోని ఓ హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల్లో విజయం మాదే

మొదటి పేజీ తరువాయి

కోసం ముందుకు వెళుతోందని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, కేంద్రంలో పన్నెండేళ్లుగా ఉన్న మోదీ రాష్ట్రానికి చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, బీజేపీ , బీఆర్ఎస్ పార్టీల మధ్య 'చీకటి ఒప్పందాలు' ఉన్నాయని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీ కార్యకర్తలు తమ బీ-ఫామ్‌లను బీఆర్ఎస్ ఆఫీసుల నుండి తెచ్చుకుంటున్నారని ఎద్దేవా చేస్తూ, గల్లీలో పనిచేసే నాయకుడిని చూసి కాకుండా ఢిల్లీలో ఉండే పెళ్లి పెద్దను చూసి ఓట్లు వేయడం ఏమిటని ప్రజలను ప్రశ్నించారు. జిల్లా అభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి పలు కీలక ప్రకటనలు చేశారు. లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ భూసేకరణను త్వరలోనే పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. మక్తల్, నారాయణపేట , కొడంగల్ నియోజకవర్గాలకు కృష్ణా జలాలను తరలించి 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పా జంక్షన్ నుండి మన్నెగూడ రోడ్డు పూర్తి కాకపోవడం వల్ల జరిగిన ప్రాణనష్టానికి కేసీఆర్, సబితా ఇంద్రారెడ్డిలే బాధ్యులని విమర్శించిన రేవంత్ రెడ్డి, ప్రస్తుతం కోర్టు కేసులను పరిష్కరించి ఆ రోడ్డు పనులను వేగవంతం చేశామని వెల్లడించారు. భవిష్యత్తులో రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రోడ్లు రాబోతున్నాయని, వికారాబాద్ త్వరలోనే ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చరిత్రను తాను చెరిపేయాలని చూస్తున్నానని కేటీఆర్, హరీష్ రావు చేస్తున్న విమర్శలకు ముఖ్యమంత్రి ఘాటుగా స్పందించారు. కేసీఆర్ దొంగ పాస్‌పోర్టుల చరిత్ర, దొంగ నోట్ల వ్యవహారం, దళితుడిని సీఎం చేస్తానన్న దొంగ హామీల చరిత్ర తెలంగాణ ఉన్నంత కాలం చెరిగిపోదని, ఆ 'పాపాల భైరవుడి' చరిత్ర ప్రజలకు గుర్తుండేలా చేసే బాధ్యత తనదని ఆయన వ్యాఖ్యానించారు. ఫోన్ ట్యాపింగ్ లాంటి చిల్లర పనులకు నోటీసులు ఇవ్వక ఏం చేస్తారని ప్రశ్నించారు. ఇప్పటికే 70 వేల ఉద్యోగాల భర్తీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేశామని గుర్తు చేస్తూ, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో విషం చిమ్మే పాములకు మళ్ళీ పాలు పోయకుండా కాంగ్రెస్ అభ్యర్థులను




గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రెండేళ్ల ప్రజాపాలనలో సంక్షేమం, అభివృద్ధి కొనసాగిస్తున్నాం. అప్పులున్నా.. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో నిలబడి కొట్లాడాలి కానీ, చీకటి ఒప్పందాలు చేసుకొని ఫెవికాల్ బంధంతో భాజపా, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను ఓడించాలని కుట్రలు చేస్తున్నాయి. బీఆర్ఎస్‌ను ప్రజలు బొందపెట్టారు. కాంగ్రెస్‌తో పోరాడటం మావల్ల కాదని భాజపాతో బీఆర్ఎస్ కలిసిపోయింది. భాజపా అభ్యర్థుల బీఫామ్‌లు బీఆర్ఎస్ పార్టీలో ఇచ్చే దుస్థితి ఏర్పడింది. స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు బీఆర్ఎస్, భాజపా ప్రయత్నించలేదు. ప్రధాని మోదీని చూసి ఓటేయాలని భాజపా నేతలు అడుగుతున్నారు. పదేళ్లలో సమస్యలు పరిష్కరించి ఉంటే బీఆర్ఎస్, భాజపా నేతలు వంగి వంగి దండాలు పెట్టాల్సిన పరిస్థితి ఉండేది కాదు. అడగకుండానే ప్రజలు ఓటేసేవారు. ఓట్లు కావాలి కానీ, ప్రజల సమస్యలను ఏనాడైనా పట్టించుకున్నారా? ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టు కోసం రూ.38వేల కోట్లతో నాటి సీఎం రాజశేఖర్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ సీఎం అయ్యాక రంగారెడ్డి జిల్లాలోని ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారు. తెలంగాణ ఉద్యమ నాయకుడినని చెప్పుకొని కేసీఆర్.. రంగారెడ్డి జిల్లాలకు గోదావరి జలాలను ఎందుకు అడ్డుకున్నారని ప్రశ్నించారు. గోదావరి జలాలను తీసుకొచ్చి తాండూరు, పరిగి, వికారాబాద్, చేవెళ్ల ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యత మాది అని సీఎం హామీ ఇచ్చారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, కల్లకుంట్ల కిషన్ రావు గుర్తు పెట్టుకోండి తెలంగాణలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఐదేండ్ల కోసం ఎన్నికైనం.. మరో ఐదేళ్లు పదవిలో ఉంటామని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లు పవర్‌లో ఉన్న బీఆర్ఎస్.. 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ ఏనాడు మన సమస్యలని పట్టించుకోలేదని విమర్శించారు. మూసీ నది ప్రక్షాళన చేస్తామంటే బీఆర్ఎస్, బీజేపీ అడ్డుకుంటున్నాయని.. అభివృద్ధి పనులకు కాళ్లల్లో కట్టెలు పెడుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఫోన్ ట్యాపింగ్ పేరుతో పెళ్లాంమొగుళ్ల మాటలు కుడా విన్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి అనైతిక పనులు, తప్పులు చేస్తే నోటీసులు ఇవ్వకపోతే ఏం చేస్తారని ప్రశ్నించారు. దళితలను సీఎం చేస్తానన్న మీ చరిత్రను నేనేలా తూడ్చుతానని.. కేసీఆర్ తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మొఖం చెల్లకే కేసీఆర్ అసెంబ్లీకి రావట్లేదని విమర్శించారు. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకెళ్తున్నామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలంతా ఆలోచించి ఓటేయాలని సూచించారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రి శ్రీధర్‌బాబు స్థానిక నేతలు సభలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో భారీ అగ్నిప్రమాదం

- దట్టంగా అలముకున్న పొగతో ఉక్కిరిబిక్కిరి
- మంటలను ఆర్పిన ఐదు ఫైర్ ఇంజన్లు




**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని, ఐదు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపుచేసారు. అయితే అత్యంత రద్దీగా ఉండే ఈ ఆప్రాంతంలో పక్కనే నీలోఫర్ ఆస్పత్రి కూడా ఉంది. ఆ ప్రాంతమంతా పొగలు కమ్ముకోవడంతో సహాయ చర్యలకు తీవ్ర అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. అగ్నిమాపక సిబ్బంది ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాంచారు. ఈ ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని, ఘటనపై పూర్తి వివరాలను దర్యాప్తు అనంతరం వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. అయితే ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. ఉదయం 10 గంటల ప్రాంతంలో మొదటి ఫ్లోర్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌లో మంటలు చెలరేగాయి. దీంతో ఆ ఫ్లోర్‌లోని కంప్యూటర్లు, ఫోరెన్సిక్ సంబంధిత కెమికల్స్‌తో సహా కీలకమైన పత్రాలు కాలి బూడిదయ్యాయి. ఈ ఘటనలో పలు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫోరెన్సిక్ రిపోర్టులు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఈ మంటల్లో ఫోన్ ట్యాపింగ్‌కు కేసుకు సంబంధించిన హార్డ్ డిస్కులూ కాలిపోయినట్లు సమాచారం.నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ఫైరిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. కాగా, ఈ అగ్ని ప్రమాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఓటుకు నోటు కేసు సహా పలు కీలక కేసులకు సంబంధించిన డాక్యుమెంట్లు, ఎవిడెన్స్‌లు ఇక్కడే ఉండటంతో ఈ అగ్ని ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉండొచ్చని అంటున్నారు.

# మొదటి అంతస్తులో చెలరేగిన మంటలు

**కీలక పత్రాలు, కంప్యూటర్లు అగ్నికి ఆహుతి**

**సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి వెల్లడి**

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** హైదరాబాద్ నగరంలోని నాంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఫోరెన్సిక్ ల్యాబ్‌లో శనివారం భారీ అగ్నిప్రమాదం జరిగింది. ల్యాబ్ భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కీలక పత్రాలు మంటల్లో కాలిపోయినట్లు సమాచారం. అయితే ఈ అగ్నిప్రమాదానికి సంబంధించి.. హైదరాబాద్ పోలీస్ సెంట్రల్ జోన్ డీసీపీ కె.శిల్పవల్లి మీడియాకు వివరాలు వెల్లడించారు. ప్రస్తుతం మంటలు అదుపులోకి వచ్చాయని ఆమె తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు అగ్ని ప్రమాదంపై సమాచారం అందిందని డీసీపీ శిల్పవల్లి వివరించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగిందని చెప్పుకొచ్చారు. నేర పరిశోధనకు సంబంధించిన ఫైల్స్, ఎవిడెన్స్‌కు సంబంధించి ఈ ల్యాబ్ నుంచే ఆపరేషన్ జరుగుతుందని తెలిపారు. మంటల్లో కీలక ఫైల్స్ కాలిపోయిన విషయంపై ఇంకా స్పష్టత లేదన్నారు. మొదటి అంతస్తులో కంప్యూటర్స్ ఉంటాయని ఆమె వెల్లడించారు. 5 ఫైర్ ఇంజిన్‌ల సాయంతో మంటలను పూర్తిగా అదుపు చేశామని డీసీపీ తెలిపారు. ఈ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ బాయ్ మంటలను గమనించి సమాచారం అందించారని వివరించారు. ఆఫీస్ బాయ్ గమనించి వెంటనే మంటలార్పే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ క్రమంలో అతను అస్వస్థతకు లోనయ్యారని.. వెంటనే 108లో ఆస్పత్రికి తరలించామని డీసీపీ తెలిపారు. ఈ ప్రమాదం జరిగినప్పుడు నలుగురు ఉద్యోగులు లోపలే ఉన్నారన్నారు. మంటలు గమనించి వారు సురక్షితంగా బయటపడ్డారని ఆమె చెప్పారు. తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో మంటలు అదుపులోకి వచ్చాయని డీఎఫ్ఓ శ్రీ దాస్ తెలిపారు. మొదటి అంతస్తులోని వివిధ కేసులకు సంబంధించిన సీజ్డ్ ప్రాపర్టీ విభాగంలో అగ్నిప్రమాదం సంభవించిందన్నారు. చాలా విలువైన హార్డ్ డిస్కులు, డాక్యుమెంట్స్ అగ్నికి ఆహుతయ్యాయని వివరించారు. శనివారం ఉదయం 10:22 గంటలకు అగ్నిప్రమాదం గురించి సమాచారం అందిందని ఆయన అన్నారు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నామని.. అప్పటికే మంటలు ఎగసి పడుతున్నాయని తెలిపారు. కెమికల్ ల్యాబ్ మెటీరియల్ మొత్తం రెండో అంతస్తులో ఉందని చెప్పుకొచ్చారు. అయితే రెండో అంతస్తుకు మంటలు వ్యాపించలేదన్నారు. మొదటి అంతస్తులో సెన్సిటివ్‌గా ఉన్న ప్లాస్టిక్ వస్తువుల కాలిపోయాయని వివరించారు.హార్డ్ డిస్కులు పూర్తిగా కాలిపోయాయా.. పాక్షికంగా కాలాయా.. అన్నది పరిశీలించాలని డీఎఫ్ఓ తెలిపారు.

# అగ్ని ప్రమాదంపై కేటీఆర్ అనుమానం

**ఓటుకు నోటు ఆధారాలు తగులబెట్టారన్న కేటీఆర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అనుమానాలు వ్యక్తం చేశారు. ఓటుకు నోటు కేసుకు సంబంధించిన వాయిస్ రికార్డింగ్‌లను, ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టించిన తప్పుడు ఆధారాలను కప్పిపుచ్చడానికి చేసిన ప్రయత్నంగా కనిపిస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కాగా, బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ కూడా ట్విట్టర్ వేదికగా స్పందించారు. మొత్తం ల్యాబ్ కాలిపోతుంది.. ఏ ఆధారాలు నాశనం చేశావు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు.

నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ల్యాబ్‌లోని మొదటి అంతస్తులో ఉన్న కంప్యూటర్ ల్యాబ్‌లో తొలుత మంటలు చెలరేగాయి. నిమిషాల వ్యవధిలోనే మంటలు భవనంలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. దీంతో లోపల ఉన్న కంప్యూటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కాలిపోయాయి. అగ్నిప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టంగా నల్లటి పొగ అలుముకుంది. ప్రమాదాన్ని గమనించిన కార్యాలయ సిబ్బంది ప్రాణభయంతో బయటకు పరుగులు తీశారు. అగ్ని ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని ఐదు ÷రిరజన్లతో మంటలనున అదుపులోకి తీసుకొచ్చారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం జరిగిందని అధికారులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. కాగా, ప్రమాదం గురించి తెలియగానే నార్త్ జోన్ డీఐజీ




శ్వేత, ఖైరతాబాద్ జోన్ డీసీపీ శిల్పవల్లి ల్యాబ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ల్యాబ్‌లో కీలకమైన కేసులు, ఫోరెన్సిక్ ఆధారాలకు సంబంధించిన డాక్యుమెంట్లు ఏవైనా దెబ్బతిన్నాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాత ఆస్తి నష్టంపై స్పష్టత వస్తుందని పోలీసులు తెలిపారు.

# పోచారం కాంగ్రెస్‌లోకి ఎందుకెళ్లారు

- ప్రజలంతా ఆయనను నిలదీయాల్సిందే
- గతంలో తిట్టిన కాంగ్రెస్ పంచాన చేరిన పోచారం
- అమలుకాని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- బాన్సువాడ కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ విమర్శలు



**కామారెడ్డి, ఫిబ్రవరి 7 :** కాంగ్రెస్ పార్టీలోకి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎందుకు వెళ్లారో బాన్సువాడ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్‌ను తీవ్రంగా విమర్శించిన పోచారం, ఇప్పుడు అదే పార్టీ పంచన చేరడం వెనుక కారణాలేమిటో ప్రజలు నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేటీఆర్, కొయ్యగుట్టలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్‌తో కలిసి కొయ్యగుట్ట నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించిన కేటీఆర్, పోచారం శ్రీనివాస్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. బాన్సువాడ ప్రజలు నమ్మి గెలిపించిన పోచారం ఏం చేశాడని ప్రశ్నించిన కేటీఆర్, సీఎం రేవంత్ రెడ్డి గతంలో పోచారంపై చేసిన ఆరోపణలను గుర్తు చేశారు. ఒకప్పుడు పోచారాన్ని తీవ్రంగా తిట్టిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఆయనను పక్కన పెట్టుకోవడాన్ని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి గత వ్యాఖ్యలను ఫోన్‌లో పెట్టి ప్రజలకు వినిపించారు. పోచారం బాన్సువాడకు సిగ్గు తీసుకొచ్చారని ఆరోపించారు. బీఆరెస్ పాలనలోనే బాన్సువాడలో అభివృద్ధి జరిగిందని కేటీఆర్ తెలిపారు. తమ హయాంలోనే బాన్సువాడను మున్సిపాలిటీగా మార్చామని, పదేళ్ల పాలనలో నియోజకవర్గంలో రూ.10 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు. భవనాలు, ఆసుపత్రులు, కులసంఘాల భవనాలకు రూ.500 కోట్లు ఇచ్చామని, ఆసరా పెన్షన్లు, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్లు వంటి పథకాల ద్వారా వేలాది మందికి లబ్ధి చేకూరిందని వివరించారు. ఆ నిధులన్నీ కేసీఆర్ వల్లే వచ్చాయని, పోచారం తెచ్చిందేమీ లేదని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. తులం బంగారం, స్కూటీలు, ఆరు గ్యారెంటీలు, రైతు భరోసా, మహిళలకు రూ.2500, రూ.4000 పెన్షన్లుఏదీ అమలుకాలేదని మండిపడ్డారు. ఫ్రీ బస్సు పేరుతో మహిళలను మోసం చేస్తున్నారని, కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఎప్పటికీ కాంగ్రెస్ మనిషి కాదని, లోపల బీజేపీ నాయకుడేనని కేటీఆర్ వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆరెస్‌కే ఓటు వేయాలని, కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో నిజంగా లబ్ధి పొందినవాళ్లు మాత్రమే ఆ పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. రానున్న కాలంలో మళ్లీ బీఆరెస్ ప్రభుత్వమే ఏర్పడి పట్టణాలను గతంలోకన్నా గొప్పగా అభివృద్ధి చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు.

# ఆధిపత్య పోరు కావాలా.. అభివృద్ధి కావాలా?

- తూప్రాన్‌లో నేతల గొడవలతో అభివృద్ధి వెనక్కు
- మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు



**గజ్వేల్, ఫిబ్రవరి 7 :** తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నర్సారెడ్డి, మైనంపల్లి మధ్య ఆధిపత్య పోరు కారణంగా ప్రజల ప్రయోజనాలు నష్టపోతున్నాయని మండిపడ్డారు. ప్రజలకు ఆధిపత్య రాజకీయాలు కావాలా, అభివృద్ధి కావాలా అనేది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తూప్రాన్‌లో పర్యటించిన హరీశ్‌రావు అల్లాపూర్ చౌరస్తాలో జరిగిన సభలో పాల్గొన్నారు. అక్కడి నుంచి తూప్రాన్ బస్టాండ్ వరకు రోడ్‌షో నిర్వహించి, అనంతరం కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించారు. కేసీఆర్ హయాంలో తూప్రాన్‌లో జరిగిన అభివృద్ధిని గుర్తుచేసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని, కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్లు ఇచ్చి సమస్యను పరిష్కరించామని చెప్పారు. తూప్రాన్‌ను మున్సిపాలిటీగా మార్చడం, ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు, ఫోర్‌లైన్ రోడ్ల నిర్మాణం వంటి పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసినవేనని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి నిలిచిపోయిందని, రోడ్ల మరమ్మతులు కూడా సరిగా జరగడం లేదని విమర్శించారు. రైతుబంధు, బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్, గొర్రెల పంపిణీ వంటి పథకాలను నిలిపివేశారని ఆరోపించారు. బీజేపీపై కూడా విమర్శలు చేస్తూ, తూప్రాన్‌కు ఆ పార్టీ ఏ అభివృద్ధి చేయలేదన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చిన హరీశ్‌రావు, తూప్రాన్ అభివృద్ధి బాధ్యత తనదేనని తెలిపారు.

# ఎన్నాళ్లు కేంద్రాన్ని తిడుతూ పాలిస్తారు

- కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటే అడ్డుకున్నదెవరు
- రేవంత్ తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 7:** మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుంటామంటే.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఎవరు అడ్డుకున్నారో చెప్పాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చర్యలు తీసుకోవాల్సింది సీఎం కాదా అని ప్రశ్నించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడారు. ముఖ్యమంత్రికి చేతగాక.. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తమకు అవసరం అని చెప్పుకోవాలి కానీ.. కిషన్ రెడ్డి మీదనో, కేంద్ర ప్రభుత్వం మీదనో నిందలు వేయొద్దని హితవు పలికారు. కిషన్‌రెడ్డిని అడ్డుపెట్టి సీఎం రేవంత్‌రెడ్డి ఎక్కువ రోజులు తప్పించుకోలేరన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని ఏ ఒక్క రోజైనా రాహుల్‌గాంధీ.. రేవంత్ రెడ్డిని ఆదేశించారా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై చర్యలకు రాహుల్ గాంధీ అడ్డుపడకుంటే తక్షణమే చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని అడ్డుకోవడం కోసం సోనియా కుటుంబం, కేసీఆర్ కుటుంబం ఏకమయ్యాయని కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, కాంగ్రెస్.. ఎవరు అధికారంలో ఉంటే వారు మజ్లిస్‌ను ప్రసన్నం చేసుకుంటున్నారని ఆరోపించారు. మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలు ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తమను విమర్శించే ముందు సీఎం రేవంత్ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. రేవంత్ తనను కల్వకుంట్ల కిషన్ రావు అని విమర్శించారని.. తానెలా కల్వకుంట్ల కిషన్ రావు అవుతాను? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబాన్ని కాపాడాల్సిన అవసరం తనకు ఎందుకుంటుందని నిలదీశారు. పనికిరాని, పసలేని ఆరోపణలు చేయడం రేవంత్ రెడ్డికి బాగా అలవాటైందని కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు. రేవంత్ చెత్త విమర్శలకు తాను చాలాసార్లు కౌంటరిచ్చానని అన్నారు. మళ్లీ మళ్లీ ఆయన పిచ్చి ప్రేలాపనలు చేయొద్దని.. ఈ విషయాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కేంద్రంపై అనవసరంగా మాట్లాడితే ఊరుకోమని హెచ్చరించారు. మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి నాడు ఇందిరాగాంధీని గెలిపిస్తే.. ఆ జిల్లా ప్రజలకు, తెలంగాణకు ఆమె ఏం చేశారో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చాక దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని కిషన్ రెడ్డి వివరించారు. తమ ఎంపీలకు మోదీ సమ ప్రాధాన్యం ఇస్తారని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత కేంద్రం తెలంగాణకు ఏం చేసిందో చెబుతామని తెలిపారు. ఈ ఎన్నికల ప్రచారానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వచ్చే అంశంపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని కిషన్ రెడ్డి తెలిపారు.



# స్కూల్ బస్సులో మంటలు

**జయశంకర్ భూపాలపల్లి, ఫిబ్రవరి 7:** చిట్యాల మండలం చల్ల గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. అయితే, ప్రమాద సమయంలో బస్సులో 15 మంది విద్యార్థులు ఉన్నారు. డ్రైవర్, గ్రామస్థులు వెంటనే అప్రమత్తమై పిల్లల్ని బస్సు నుంచి కిందకు దింపడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదానికి షార్ట్ సర్క్యూట్ కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై రవాణా శాఖ అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. స్కూల్ బస్ ఫిట్ నెస్‌తోపాటు మంటలు రావడానికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ఈ ఘటనలో విద్యార్థులకు ఎటువంటి గాయాలు, ప్రాణ నష్టం జరగకపోవడంతో తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం ఊపిరి పీల్చుకున్నారు.



# ఏయ్ ఒవైసీ.. కరీంనగర్ నా అడ్డా

## కరీంనగర్‌పై ఎగిరేది కాషాయ జెండానే!

## కేంద్ర మంత్రి బండి సంజయ్ మాస్ వార్నింగ్

**కరీంనగర్, ఫిబ్రవరి 7 :** "ఏయ్ ఒవైసీ.. గుర్తుంచుకో, కరీంనగర్ నా అడ్డా! ఇక్కడ ఎగిరేది కాషాయ జెండానే. గతంలో నేను చెప్పినట్లుగానే కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపి గులాబీ జెండాను పాతరేశాను. ఇప్పుడు ఈ పచ్చ జెండాను పాతిపెట్టే వరకు విశ్రమించను" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిప్పులు చెరిగారు. శనివారం కరీంనగర్‌లోని బ్యాంక్ కాలనీ, భగత్ నగర్ భగత్ సింగ్ విగ్రహ చౌరస్తా వద్ద నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లలో ఆయన పాల్గొని ఎంఐఎం, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శల దాడి చేశారు. కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎంకు మేయర్ సీటును కట్టబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని బండి సంజయ్ ఆరోపించారు. అందుకే ఒవైసీ ఇక్కడికి వచ్చి మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని బీరాలు పలుకుతున్నారని మండిపడ్డారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్‌లో మతం పేరుతో చిచ్చు పెట్టి మారణహోమం సృష్టించేందుకు ఎంఐఎం కుట్ర చేస్తోందని, పొరపాటున ఆ పార్టీని గెలిపిస్తే శాంతిభద్రతలు క్షీణిస్తాయని ప్రజలను హెచ్చరించారు. ముస్లిం మహిళల కష్టాలను గుర్తించి మోదీ ప్రభుత్వం ట్రిపుల్ తలాఖ్‌ను రద్దు చేసిందని, దీనిపై సమాధానం చెప్పాలని ఓవైసీకి సవాల్ విసిరారు. కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో జరిగిన ప్రతి అభివృద్ధి పని కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరిగిందని బండి సంజయ్ స్పష్టం చేశారు. "నేను రూ. 1,500 కోట్ల నిధులు కేంద్రం నుండి తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తే, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన నిధులని అబద్ధాలు చెబుతున్నాడు. అసలు గంగుల ముఖం మోదీకి తెలుసా?" అని ఎద్దేవా చేశారు. స్మార్ట్ సిటీ నిధులతో నిర్మించిన మెయిన్ రోడ్లు, కలెక్టర్ ఆఫీస్ రోడ్డు, అమృత్ పథకం కింద ఆధునీకరించిన పార్కులు మరియు రజకుల కోసం రూ. 2 కోట్లతో నిర్మించిన మోడ్రన్ దోబీ ఘాట్ వంటి పనులన్నీ తన కృషితోనే సాధ్యమయ్యాయని వివరించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కేవలం 4 సీట్లకే పరిమితం కాబోతోందని బండి సంజయ్ జోస్యం చెప్పారు. 6 గ్యారంటీలను అమలు చేయని కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని నిలదీశారు. మహిళలకు రూ. 2,500, తులం బంగారం వంటి హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. బీజేపీకి మేయర్ పీఠం అప్పగిస్తే కేంద్రం నుండి నిధుల వరద పారిస్తానని, ప్రజలపై పన్నుల భారం లేకుండా అభివృద్ధి చేసే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అభ్యర్థులు సునీల్ రావు, చొప్పరి జయశ్రీ, వీణంక రేణుక, నాంపల్లి శ్రీనివాస్ తదితరులను గెలిపించాలని ఆయన విన్నవించారు.

# బీజేపీ, బీఆర్ఎస్ మధ్య నక్కజిత్తుల రాజకీయం

## బండి సంజయ్‌తన భార్య కంటే నన్నే ఎక్కువ ఇష్టపడతాడు..

## ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ



**కరీంనగర్, ఫిబ్రవరి 7 :** కరీంనగర్ రాజకీయాల్లో గేమ్‌చేంజ్‌చేసే శక్తి కేవలం ఎంఐఎం పార్టీకే ఉందని ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ స్పష్టం చేశారు. కరీంనగర్‌లో శనివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తన భార్యలకంటే ఎక్కువగా తననే ఇష్టపడతారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన ఓవైసీ, బీజేపీ నేతలు నిత్యం తన పేరునే ప్రస్తావిస్తూ విమర్శలు చేయడం వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు వేయడం అంటే బీజేపీకి ఓటు వేసినట్లేనని, రెండు పార్టీలు లోపాయికారీగా రాజకీయాలు నడుపుతున్నాయని ఆరోపించారు. ఎంఐఎం దయాదాక్షిణ్యాలతోనే గంగుల కమలాకర్ ఎమ్మెల్యేగా గెలిచారని, నేడు అదే ఎంఐఎంపై విమర్శలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎంఐఎం మాజీ కార్పొరేటర్లను బీఆర్ఎస్‌లో చేర్చడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు చెందిన 15 మంది కార్పొరేటర్లను గంగుల కమలాకర్ బీజేపీలో చేర్పించిన విషయాన్ని గుర్తు చేశారు. 2028 అసెంబ్లీ ఎన్నికలకు ముందే గంగుల కమలాకర్ బీజేపీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారని, ఈడీ, సీబీఐ, ఐటీ దాడుల నుంచి తప్పించుకునేందుకే కాషాయ శిబిరం వైపు చూస్తున్నారని ఆరోపించారు. కమలాకర్‌కు నిజంగా దమ్ముంటే కవిత, కేటీఆర్‌లను కలిపి ఉంచాలని కేసీఆర్‌కు చెప్పాలని హితవు పలికారు. దేశ రాజకీయాలపై మాట్లాడుతూ, వైట్‌హౌస్‌లో కూర్చుని డొనాల్డ్ ట్రంప్ చెప్పినట్లే ప్రధాని నరేంద్ర మోడీ నడుచుకుంటున్నారని విమర్శించారు. ట్రంప్ భారత్‌ను చమురు కొనుగోళ్లపై హెచ్చరిస్తుంటే మోడీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దేశానికి పెట్రోలియం మంత్రి ట్రంపా? హర్దీప్ సింగ్ పూరీనా? అన్నట్లుగా పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. బీజేపీ నేతలు ఓవైసీ సోదరులను తిట్టడం తప్ప మరొక పని చేయలేరని, మత కుల రాజకీయాలతోనే ఓట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. గాల్వాన్ లోయలో 20 మంది భారత సైనికులు ప్రాణాలు కోల్పోయిన ఘటనను ప్రస్తావిస్తూ, భారత భూభాగంలో చైనా ఎలా ప్రవేశించిందని, ఆర్మీకి స్వేచ్ఛ ఎందుకు ఇవ్వలేకపోతున్నారని కేంద్రాన్ని నిలదీశారు. యూజీసీ చట్టంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో చదివే విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటనను గుర్తు చేస్తూ అణగారిన వర్గాలను విద్య నుంచి దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. కరీంనగర్‌లోని 15 డివిజన్లలో ఎంఐఎం కార్పొరేటర్లను గెలిపిస్తే తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, స్ట్రీట్‌లైట్లు, సర్టిఫికెట్ల డోర్‌డెలివరీ వంటి మౌలిక సదుపాయాలన్నింటినీ మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. పేద ముస్లింల ఇళ్ల కూల్చివేతను ఎంఐఎం అడ్డుకుందని, గంగుల అనుచరులపై కేసులు నమోదు చేయించిందన్నారు. రాబోయే 2028 అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ గడ్డపై ఎంఐఎం జెండా ఎగురుతుందని జోస్యం చెప్పారు. తనదైన శైలిలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై విరుచుకుపడిన ఓవైసీ ప్రసంగానికి యువత నుంచి ఉత్సాహభరితమైన స్పందన లభించింది.



## సంపాదకీయం

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వం-ుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్థానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకోగలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనా పరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్

- కౌలాలంపూర్‌లో ప్రధాని మోడీ ప్రకటన
- స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు



కౌలాలంపూర్, ఫిబ్రవరి 7: మలేసియాలో త్వరలో కొత్త కాన్సులేట్ ఏర్పాటు చేయనున్నట్టు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. రెండ్రోజుల మలేసియా పర్యటన నిమత్తం శనివారంనాడు కౌలాలంపూర్ చేరుకున్న ఆయనకు మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సాదర స్వాగతం పలికారు. భారతీయ సంప్రదాయ నృత్యాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. అనంతరం కౌలాలంపూర్ లోని భారత సంతతి ప్రజలతో ఆత్మీయ సమ్మేళనంలో మోదీ పాల్గొన్నారు. భారత్ పదేళ్లలో వేగంగా సాధిస్తున్న ప్రగతిని ఈ సందర్భంగా మోదీ వివరిస్తూ, పదేళ్ల క్రితం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారతదేశం ప్రస్తుతం మూడో స్థానానికి చేరిందన్నారు. ఇండియాలో చదువుకునే విద్యార్థులకు త్వరలోనే తిరువళ్ళువర్ స్కాలర్‌షిప్‌లు ఇస్తామని చెప్పారు. యూకే, యూఏఈ, అస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుందని, విశ్వాసం భారతదేశపు బలమైన కరెన్సీగా మారిందని పేర్కొన్నారు. ఇండియాను ఒక పెద్ద మార్కెట్‌గానే గతంలో చూసేవారని, ఇప్పుడు పెట్టుబడులు, వాణిజ్యానికి హబ్‌గా మారిందని మోదీ తెలిపారు. అభివృద్ధికి విశ్వసనీయమైన భాగస్వామిగా భారత్ నిలుస్తోందన్నారు. యూకే, యూఏఓ, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఒమన్, ఈయూ, యూఎస్ఏ సహా అనేక దేశాలు ఇండియాతో వాణిజ్య ఒప్పందాలు చేసుకుంటున్నాయని చెప్పారు. మలేసియాను ప్రపంచంలోనే అతిపెద్ద భారతీయ ప్రవాస జనాభాను కలిగిన రెండో దేశంగా మోదీ పేర్కొన్నారు. భారత్-మలేసియా ప్రజల హృదయాలను కలుపుతూ, రెండు దేశాల మధ్య వారధిగా ప్రవాస భారతీయులు నిలుస్తున్నారని ప్రశంసించారు. ఆహారపు అలవాట్లు, భాషా పరంగా ఎన్నో ఇరుదేశాల ప్రజల మధ్య ఎన్నో సామీప్యాలు ఉన్నాయని అన్నారు. భారతీయ సంగీతం, చలనచిత్రాలకు మలేసియాలో ఎంతో ఆదరణ ఉన్నట్టు విన్నానని, ప్రధాని అన్వర్ ఇబ్రహీం కూడా బాగా పాడతారనే విషయం ఇక్కడి వారందిరికీ తెలిసిందేనని అన్నారు. భారత్‌కు తిరిగి వచ్చిన చాలామందికి ఈ విషయం తెలియదని, తాను గత పర్యటనలో ఆశ్చర్యానికి గురయ్యానని చెప్పారు. ఇండియాలోని పాపులర్ హిందీ గీతాలను అన్వర్ ఇబ్రహీం ఆలపిస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయని, లెజెండ్రీ ఎంజీఆర్ తమిళ పాటలను ఆయన బాగా ఇష్టపడతారని అన్నారు. దీనికి ముందు, భారత్‌కు చెందిన 800 మందికి పైగా నృత్యకారులు ప్రధానికి విమానాశ్రయం వద్ద స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి మోదీ, అన్వర్ ఇబ్రహీం కలిసి ఒకే కారులో ప్రయాణించారు. భారత సంతతి ఆత్మీయ సమ్మేళనం వద్ద 'భారత్ మాతా కీ జై', 'మోదీ, మోదీ' అనే నినాదాలతో ఆయనకు సాదర స్వాగతం లభించింది.

# అమెరికాతో ఒప్పందం మనకే నష్టం

**మన రైతులకు తీరని అన్యాయం జరగనుంది**

**ఎక్స్ వేదికగా కాంగ్రెస్ జైరామ్ రమేశ్ విమర్శలు**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** భారత్ అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. అమెరికా వ్యవసాయోత్పత్తులపై భారత్ దిగుమతి సుంకాల్ని తగ్గించడం వల్ల అమెరికా రైతులకే ప్రయోజనం చేకూరుతుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఇటీవల విడుదల చేసిన అమెరికా- భారత్ సంయుక్త ప్రకటనలో.. ఆ ఒప్పందంకి సంబంధంచిన వివరాలేమీ లేవు. భారత్ ఇకపై రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకోదనే విషయం మాత్రం స్పష్టంగా తెలుస్తుంది. అలాగే రష్యా నుండి ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా చమురు కొనుగోలు చేస్తే 25 శాతం జరిమానాను భారత్‌పై తిరిగి విధించ్చని అమెరికా ప్రకటించింది' అని రమేష్ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడిని ఆయన విమర్శించారు. ట్రంప్‌తో మోడీ దిగిన ఫొటోలను ప్రస్తావిస్తూ.. 'ఫొటో ఆప్స్ భారతదేశానికి పెద్దగా ప్రయోజనం చేకూర్చలేదని, దౌత్య వైఫల్యాన్ని సూచిస్తున్నాయని ఆయన అన్నారు. భారతీయ రైతులను పణంగా పెట్టి అమెరికన్ రైతులకు సహాయం చేయడానికి భారతదేశం దిగుమతి సుంకాలను తగ్గిస్తుంది. ఈ ఒప్పందంతో అమెరికా నుండి భారత్ వార్షిక దిగుమతులు మూడురెట్లు పెరుగుతాయి. మన దీర్ఘకాల వస్తువుల వాణిజ్య మిగులు తుడిచిపెట్టుకుపోతుంది. భారత్ నుంచి అమెరికాకు ఐటి, ఇతర సేవల ఎగుమతులపై తీవ్ర అనిశ్చితి కొనసాగుతుంది. అలాగే అమెరికాకు ఎగుమతులు చేసే భారత్ వస్తువులపై గతకంటే ఎక్కువ సుంకాలు విధిస్తారు. దీన్నిబట్టి చూస్తే.. ట్రంప్‌ను చేసుకున్న కౌగిలింతలు, దిగిన ఫొటోలు పెద్దగా ఫలించలేదు. నమస్తే ట్రంప్.. హౌడీ మోడీపై స్కోర్ చేసింది. స్నేహితుడు ఇకపై స్నేహితుడు కాదు అని జైరాం రమేశ్ అన్నారు.



# అగ్ని-3 పరీక్ష విజయవంతం

- భారత అమ్ములపొదిలో మరో అస్త్రం
- చాందీపూర్ వేదికగా సత్తా చాటిన స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్
- 3 వేల కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాల ధ్వంసం
- బ్రహ్మోస్ నుంచి అగ్ని-5 వరకు విస్తృత శ్రేణి క్షిపణులు సిద్ధం

**చాందీపూర్/న్యూఢిల్లీ:** భారత రక్షణ వ్యవస్థలో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేస్తూ 'అగ్ని-3' క్షిపణి పరీక్ష విజయవంతంగా ముగిసింది. ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ వేదికగా స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ ఈ ప్రయోగాన్ని నిర్వహించింది. నిర్దేశిత సాంకేతిక, కార్యనిర్వహణ లక్ష్యాలన్నింటినీ ఈ క్షిపణి కచ్చితత్వంతో ఛేదించిందని రక్షణ శాఖ అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఈ విజయంతో భారత సైనిక దళాల యుద్ధ సన్నద్ధత మరోసారి రుజువైంది.

## అగ్ని సిరీస్.. అజేయ శక్తి

భారత రక్షణ దళాల వద్ద అగ్ని సిరీస్‌లో వివిధ దూరాలను ఛేదించగల అత్యాధునిక క్షిపణులు అందుబాటులో ఉన్నాయి. తాజా పరీక్షతో ఈ సిరీస్ సామర్థ్యంపై నమ్మకం మరింత పెరిగింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న అగ్ని-1 క్షిపణి 700 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. దీనిని 220 కిలోమీటర్ల తక్కువ దూరంలోని లక్ష్యాలను ధ్వంసం చేయడానికి కూడా వినియోగించవచ్చని డీఆర్‌డీఓ వర్గాలు తెలిపాయి. అగ్ని-2 క్షిపణి 2 వేల కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంది. తాజాగా పరీక్షించిన అగ్ని-3 క్షిపణి 3 వేల కిలోమీటర్ల దూరంలోని శత్రు స్థావరాలను బూడిద చేయగలదు. అగ్ని-4 క్షిపణి 4 వేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను తాకగలదు. ఇక అగ్ని-5 అత్యధికంగా 5 వేల కిలోమీటర్ల పరిధిని కలిగి ఉండి, ఖండాంతర క్షిపణిగా దేశానికి రక్షణ కవచంగా నిలుస్తోంది.

## వ్యూహాత్మక ప్రాధాన్యం

ప్రస్తుతం భారత్ వద్ద 150 నుంచి 300 కిలోమీటర్ల పరిధి కలిగిన 'పృథ్వీ' సిరీస్ క్షిపణులు ఉన్నాయి. వీటికి అనుబంధంగా అగ్ని-1 క్షిపణిని వినియోగించుకునే వెసులుబాటు ఉంది. పృథ్వీకి, అగ్ని-2కు మధ్య ఉన్న దూరాన్ని (గ్యాప్) అగ్ని-1 భర్తీ చేస్తుంది.

## శత్రుదేశాలకు సింహస్వప్నం

భారత రక్షణ దళాల వద్ద ఇప్పుడు బాలిస్టిక్, క్రూయిజ్ క్షిపణుల మిశ్రమ శక్తి ఉంది. ఒకవైపు బ్రహ్మోస్ వంటి సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, మరోవైపు అగ్ని వంటి బాలిస్టిక్ క్షిపణులతో భారత్ పటిష్టంగా ఉంది. ఫలితంగా 30 కిలోమీటర్ల అతి తక్కువ దూరం నుంచి.. ఏకంగా 5 వేల కిలోమీటర్ల అత్యంత ఎక్కువ దూరం వరకు శత్రుదేశాలలోని ఏ లక్ష్యాన్నైనా సులువుగా ధ్వంసం చేయగల సత్తా భారత్ సొంతమైందని రక్షణ రంగ విశ్లేషకులు చెబుతున్నారు.



## ప్రపంచ దేశాల ఆసక్తి

భారతీయ క్షిపణుల కచ్చితత్వం, సాంకేతిక పనితీరు పట్ల వివిధ దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. వీటిని కొనుగోలు చేసేందుకు భారత ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నాయి. తాజా విజయంతో రక్షణ రంగ ఎగుమతుల్లోనూ భారత్ తన ముద్ర వేసే అవకాశం ఉంది.

# హెచ్-1బీ వీసాలపై ఆధారపడాల్సిన అవసరం లేదు

**కేంద్ర మంత్రి పీయూష్ గోయల్**

**ఢిల్లీ:** ఐటీ రంగం అభివృద్ధి కోసం హెచ్-1బీ వీసాలపై ఆధారపడాల్సిన అవసరం ఇక ఎంతమాత్రం లేదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తాజాగా వ్యాఖ్యానించారు. గ్లోబల్ మార్కెట్స్‌లో భారత ఐటీ సంస్థల కార్యకలాపాల్లో చాలా మార్పు వచ్చాయని అన్నారు. ఓ జాతీయ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. హెచ్-1బీ వీసాలపై అమెరికా నుంచి ఏమైనా హామీలు వచ్చాయా? అన్న మీడియా ప్రశ్నకు ఈ మేరకు సమాధానమిచ్చారు. వీసాల అవసరం క్రమంగా తగ్గుతూ వస్తోందని మంత్రి పీయూష్ గోయల్ అన్నారు. కరోనా సంక్షోభానికి ముందే ఈ ఒరవడి ప్రారంభమైందని చెప్పారు. హెచ్-1బీ వీసా లాటరీ కారణంగా పలు సంస్థలు స్వల్ప సంఖ్యలో ఉన్న వీసాల కోసం అధికంగా దరఖాస్తులను సమర్పించాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. కొవిడ్ తరువాత ప్రపంచం ఎంతో మారిపోయిందని, నాటి రోజులు ఎప్పుడో పోయాయని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసా అంశంపై అమెరికాతో చర్చించాలని తనను ఏ కంపెనీ కరోనా సంక్షోభం తరువాత అభ్యర్థించలేదని మంత్రి తెలిపారు. ఒకప్పుడు అమెరికాలో ఆన్‌సైట్‌లో చేసిన పనిని భారత్ నుంచే రిమోట్‌గా చేయొచ్చన్న విషయాన్ని కంపెనీలు గుర్తించాయని అన్నారు. అమెరికాలో హెచ్-1బీ వీసా ఉద్యోగులకు సంస్థలు భారీగా జీతాలు చెల్లించాల్సి వచ్చేదని కూడా అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు (జీసీసీ) పనుల ఔట్‌సోర్సింగ్‌తో అటు కంపెనీలకు ఇటు భారత ఆర్థిక వ్యవస్థకు లాభం కలుగుతుందని చెప్పారు. భారత్‌లో ప్రస్తుతం 1800 పైచిలుకు జీసీసీలు ఉన్నాయని అన్నారు. వీటితో ఉద్యోగాలు, ప్రభుత్వానికి పన్ను ఆదాయం లభిస్తోందని అన్నారు. ఉద్యోగులు తమ కుటుంబాలకు దగ్గరగా ఉండగలుగుతున్నారని అన్నారు. గ్లోబల్ సంస్థల లాభదాయకత కూడా పెరుగుతోందని చెప్పారు.



# రక్తమోడుతున్న రోడ్డు ప్రమాదాలు

**అమరావతి:** ఆ జిల్లాల్లో రహదారులు నిత్యం రక్తమోడుతూనే ఉన్నాయి. ఓ వైపు అక్కడ పెద్ద పెద్ద రహదారులు, మరోవైపు ప్రాణాలు తోడేసే పెనుగండాలు కూడా ఉన్నాయి. ఎంతగానంటే దేశంలో అత్యంత ఎక్కువ సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్న జిల్లాల్లో ఇవి కూడా చేరాలంటే ప్రమాదాలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో మీ ఊహాకే వదిలేస్తున్నాను. ఈ ప్రమాదాలను గురించి అధ్యయనం ఏం చెబుతుందో ఈ కథనంలో తెలుసుకుందాం రండి. కేంద్ర రోడ్డు రవాణా, హైవేల మంత్రిత్వశాఖ (మోర్త్) సేవ్ లైఫ్ ఫౌండేషన్ సహకారంతో రోడ్డు ప్రమాదాలపై అధ్యయనం చేయగా ఈ విషయాలు వెలువడ్డాయి. ఈ నివేదికల ప్రకారం దేశంలోనే అత్యంత సంక్లిష్టమైన 100 జిల్లాలను గుర్తించింది. వాటిలో రాష్ట్రంలోని ఉమ్మడి ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలు ఉన్నాయి. ఈ జిల్లాలను 2023, 2024లో జరిగిన ప్రమాదాలు, మరణాల ఆధారంగా ఎంపిక చేశారు. మొత్తంగా ఈ రెండు ఏళ్లలో ప్రమాదాలు, అందులోని మరణాలను విశ్లేషించగా అత్యధిక మృతులు ఉన్న జిల్లాలకు ర్యాంకింగ్స్ కూడా ఇచ్చారు. ఇందులో అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లోని 20, తమిళనాడులోని 19 జిల్లాలు ఉండగా, ఏపీలో 6 ఉన్నాయి.



### మరణాల శాతం తగ్గించేలా:

ఈ 6 జిల్లాల్లో 2030 నాటికి రోడ్డు ప్రమాద మరణాలు జరగకుండా వివిధ కార్యక్రమాలు చేపట్టేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. మహారాష్ట్రలో జీరో ఫెటాలిటీ కారిడార్ పేరిట ముంబై-పుణె ఎక్స్‌ప్రెస్‌వేలో కార్యక్రమం అమలు చేశారు. తద్వారా సత్ఫలితాలు సాధించింది. ప్రమాదాలు గణనీయంగా తగ్గాయి. ఈ విధానాన్ని దిల్లీ, ఉత్తరప్రదేశ్‌లో సైతం ఒక్కో రహదారిలో అమలు చేశారు. అక్కడా ప్రమాదాలు, మరణాల సంఖ్య తగ్గింది. దీంతో దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారు.

### ఏం జాగ్రత్తలు తీసుకుంటారు అంటే?

తొలుత నిర్ణయించిన జిల్లాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరిగిన రోడ్లు, వాటిలోని కీలక ప్రాంతాలు పరిశీలించాలి. తర్వాత అధ్యయనం చేయాలి. ఏయే నెలల్లో, ఏయే సమయాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరిగాయి అనేది చూడాలి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన తీరు గమనించాలి. వాటి వల్ల ప్రమాదాలు జరిగిన తీరు పరిశీలించాలి. క్షతగాత్రులను ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు ఎంత సమయం పట్టింది? సకాలంలో అంబులెన్స్‌లు వచ్చాయా? లేదా? వంటివి అన్నీ చూడాలి. పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలి. అతివేగంగా వాహనాలు నడిపే వారు, హెల్మెట్ ధరించని వారు, సీట్ బెల్ట్ పెట్టుకోని వారిపై కేసులు నమోదు చేయాలి. జరిమానాలు విధించాలి. మద్యం తాగి వాహనాలు నడివే వారిని కట్టడి చేసేందుకు నిరంతరం తనిఖీలు కొనసాగించాలి. లారీల సామర్థ్యానికి మించి అధిక బరువులతో రహదారులపై వెళ్లకుండా నియంత్రించాలి. సరకు రవాణా చేసే లారీలు, ప్రజా రవాణా చేసే బస్సులు, ఆటోలు తదితరాలు అన్నీ క్రమం తప్పకుండా ఫిట్‌నెస్ పరీక్షలు చేయించాలి. వాటికి సంబంధించిన ధ్రువపత్రం పొందాయా? లేదా? చూడాలి.

### నగదు రహిత చికిత్స అందించేలా:

ఆ 6 జిల్లాలోని ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, నేషనల్ హైవేలు, మున్సిపల్ ఇంజినీర్లు రహదారి భద్రత ఆడిట్ నిర్వహించాలి. యుద్ధప్రాతిపదికన బ్లాక్‌స్పాట్లను సరిచేయాలి. ప్రమాదకర ప్రాంతాల్లో సూచికలు ఏర్పాటు చేయాలి. తప్పనిసరిగా క్రాష్ బ్యారియర్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స అందించేలా ఏర్పాట్లు చేయాలి. హైవేలు, రాష్ట్ర రహదారుల వెంబడి ట్రామాకేర్ సెంటర్లు, అంబులెన్సులు తప్పనిసరిగా ఉంచాలి.

### రాష్ట్రం నుంచి ఎంపిక చేయనున్న కారిడార్:

దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయి. హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేల్లో 12 కారిడార్లను ఎంపిక చేశారు. వాటిని జీరో ఫటాలిటీ కారిడార్లుగా మార్చేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గత కొన్ని ఏళ్లుగా ఎక్కువ ప్రమాదాలు జరిగి, వాటిలో అధిక సంఖ్యలో మరణాలు చోటు చేసుకున్న కారిడార్లను ఎంచుకున్నారు. ఇందుకుగానూ ఏపీ నుంచి ఓ కారిడార్‌ను ఎంపిక చేయనున్నారు.

# విశాఖపట్నం టు రాయ్‌పూర్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే

**విశాఖపట్టణం :** ఏపీ మీదుగా విశాఖపట్నం నుంచి రాయ్‌పూర్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతోంది. ఈ మేరకు విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో పులు వేగవంతం చేశారు. చిన్నయ్యపాలెం దగ్గర ఇంటర్ ఛేంజ్, సూరెడ్డి పాలెం దగ్గర డబుల్ ట్రపెంట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. ఈ పనుల్ని వేగవంతం చేసి వచ్చే ఏడాది నాటికి పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు. ఆంధ్రప్రదేశ్ మీదుగా నిర్మిస్తున్న మరో గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులపై కీలక అప్డేట్ వచ్చింది. విశాఖపట్నాన్ని రాయపూర్‌తో కనెక్ట్ చేసే ఈ ఆరు లైన్ల ఈ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పనులు సబ్బవరం-షీలానగర్ మధ్య వేగవంతం అయ్యాయి. ఈ హైవే పనుల్లో భాగంగా చిన్నయ్యపాలెం దగ్గర ఇంటరఛేంజ్ నిర్మాణం జరుగుతోంది. అలాగే సూరెడ్డిపాలెం సమీపంలో డబుల్ ట్రంపెట్ కూడా నిర్మాణం చేస్తున్నారు. అక్కడ భూమిని చదును చేసి ల్యాండ్ ఫిల్లింగ్, డ్రైనేజీల నిర్మాణానికి కాలువల్ని తవ్వుతున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా పెద్ద, పెద్ద మెషిన్ల సాయంతో కార్మికులు పనుల్ని చేపట్టారు. సబ్బవరం-షీలానగర్ మధ్య చేపట్టిన హైవే పనుల్లో భాగంగా.. అమృతపురం శివారు సూరెడ్డిపాలెం నుంచి షీలానగర్ మొత్తం 12.66 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోంది. అయితే 8 కిలోమీటర్లు ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్‌తో షీలానగర్ దగ్గర ఎన్‌హెచ్-16, విశాఖపట్నం పోర్టు రోడ్డుకు కనెక్ట్ చేస్తారు. గతంలోనే ఈ రోడ్డుకు నిధులు మంజూరైనా భూసేకరణ ఆలస్యం కావడంతో పనుల్లో కూడా జాప్యం జరిగింది. ఇప్పుడు అన్ని సమస్యలు పరిష్కారం కావడంతో పనులు మరింత ఊపందుకున్నాయి. విశాఖపట్నం- రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ హైవేను నాలుగు ప్యాకేజీలుగా పనులు చేపట్టారు. విజయనగరం జిల్లా కంటకాపల్లి నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకు నాలుగో ప్యాకేజీ కింద పనులు పూర్తి చేశారు. ఈ హైవే చిన్నయ్యపాలెం దగ్గర అనకాపల్లి-ఆనందపురం హైవేలో కలిసేలా ప్లాన్ చేశారు. రాయ్‌పూర్ వైపు నుంచి వచ్చే వాహనాలు కిలోమీటరు దూరంలో ఉండే సూరెడ్డిపాలెం వరకు అనకాపల్లి-ఆనందపురం హైవేలోనే ప్రయాణించాల్సి ఉంటుంది. అక్కడ డబుల్ ట్రంపెట్ నిర్మాణం జరుగుతోంది.. షీలానగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు అనకాపల్లి, ఆనందపురం, రాయపూర్ వైపు వెళ్లేలా ఈ డబుల్ ట్రంపెట్ నిర్మాణం చేపట్టారు. 2027 చివరికి సబ్బవరం-షీలానగర్ మధ్య ఈ హైవే అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. ఈ హైవే అందుబాటులోకి వస్తే విశాఖలోని నేషనల్ హైవేపై భారీ వాహనాల రద్దీ తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అంతేకాదు ఈ హైవే మొత్తం అందుబాటులోకి వస్తే విశాఖ పట్నం నుంచి రాయ్‌పూర్ 6 గంటల్లో వెళ్లొచ్చంటున్నారు.




### ఫ్రీ సిగ్నల్ జర్నీ

విశాఖపట్నంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టే దిశగా మరో ముందడుగు పడింది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలి దగ్గర కాకానినగర్ దగ్గర ఆర్వోబీ ప్రారంభానికి సిద్ధమైంది. ఎయిర్‌పోర్టుకు వెళ్లేందుకు ఇబ్బందులు తొలగిపోతాయని చెబుతున్నారు. ఈ పనునలు ముగింపు దశలో ఉండగా.. ఈ ఆర్వోబీని ఈ నెలలోనే ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాకానినగర్ కూడలికి సమీపంలో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కూడా నిర్మించాలని నిర్ణయం తీసుకున్నా రు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం సాయంతో హైవేలు, రైల్వే ప్రాజెక్టుల్ని వేగవంతం చేసింది. విశాఖపట్నంలో కీలకమైన ఆర్వోబీ (రైల్ ఓవర్ బ్రిడ్జి) అందుబాటులోకి రాబోతోంది. నగరంలో కీలకమైన ఎన్ఏడీ కూడలికి వెళ్లేందుకు.. అక్కడి నుంచి ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లేందుకు ఈజీగా ఉంటుంది. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నుంచి కాకానినగర్ కూడలికి వెళ్లేందుకు ఈ ఆర్వోబీ పనులు ముగింపు దశకు వచ్చాయి.. త్వరలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు కూడా తొలగిపోతాయం టున్నారు. వాస్తవానికి ఎన్ఏడీ ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టిన సమయంలోనే ఆ ఆర్వోబీ కూడా రెండేళ్ల క్రితమే పూర్తి చేయాల్సింది. అయితే కోల్‌కతా-చెన్నై మెయిన్ లైన్‌లో నిర్మాణం చేయాల్సి ఉండటంతో అనుమతుల రాకపోవడంతో ఆలస్యం అయ్యింది. ఈ ఆర్వోబీని 18 మీటర్ల ఎత్తులో 210 మీటర్ల పొడవుతో రైలు పట్టాలపై నిర్మాణం చేశారు. ఆ ఆర్వోబీకి రెండు పక్కల అప్రోచ్ రోడ్లు కూడా ఉన్నాయి. ఎన్ఏడీ కూడలి నుంచి 200 మీటర్లు.. అటు ఎయిర్‌పోర్టు నుంచి రోడ్డులో 300 మీటర్ల పొడవుతో లింక్ చేస్తున్నారు. ఈ పనులు చివరి దశలో ఉన్నాయి.. ప్రస్తుతం ఎన్ఏడీ వైపు నుంచి మట్టి తవ్వి రోడ్డు నిర్మాణం, రెయిలింగ్ పనులు నిర్వహిస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ వైపు తారు రోడ్డు పనుల చేస్తున్నారు. ఇక్కడ మొత్తం ఆరు రోడ్లు అందుబాటులోకి వస్తాయి. ఎన్ఏడీ ఫ్లై ఓవర్ కింద, పై నుంచి రాకపోకలకు అవకాశం ఉంటుంది. ఈ నెల 15 నుంచి ఆర్వోబీ అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. దీని కోసం 24 గంటలూ పనులు కొనసాగుతున్నాయి.. అయితే కాకాని నగర్ కూడలి దగ్గర విప్ గణబాబు సూచనలతో అండర్ గ్రౌండ్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. కాకానినగర్ కూడలికి 100 మీటర్ల ముందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు కూడా త్వరలోనే మొదలవుతాయని అధికారులు చెబుతున్నారు. ఈ బ్రిడ్జి కూడా పూర్తి చేస్తే సిగ్నల్ లేకుండానే రాకపోకలు సులభంగా ఉంటాయి అంటున్నారు. మొత్తం మీద నగరంలో ట్రాఫిక్ ఫ్రీ జర్నీకి ఈ ఆర్వోబీ కీలకంగా మారనునంది.

## శ్రీనివాసుడితో గేమ్స్..

**తిరుమల :** తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందా? అన్నది పక్కన పెడితే భక్తుల మనోభావాలతో మాత్రం రాజకీయ నేతలు ఆటాడుకుంటున్నాయి. ఏడు కొండల వాడితో గేమ్స్ ఇప్పటి నుంచి కాదు దాదాపు ఏడాదిన్నర క్రితమే ప్రారంభమయింది. పాలకులయినా.. ప్రతిపక్షమయినా భక్తుల మనోభావాల పట్ల జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. రాజకీయ ప్రయోజనాలు నేడు వస్తాయి. లేకుంటే రావు. అంతే తప్ప కొన్ని వందల దశాబ్దాల నాటి చరిత్ర ఉన్న తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో మాత్రం పాలక, ప్రతిపక్షాలు భక్తులను పట్టించుకోకుండా రాజకీయ పరమావధిగానే ప్రయాణం చేస్తున్నాయి. ఒక రకంగా ఏడుకొండల వాడిని ఓట్లు తెచ్చి పెట్టే ఒక సాధనంగా భావిస్తున్నాయనుకోవచ్చు. నిజానికి సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. తిరుమల లడ్డూ కల్తీ విషయంలో ఎలాంటి వివాదాలు చేయవద్దని, ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయినా సరే ఒకిరిని మించి మరొకరు ఈ లడ్డూ ప్రసాదం విషయంలో తప్పటడుగులు వేస్తున్నారు. ఈ వివాదాన్ని సిట్ ఛార్జిషీట్ తర్వాత వదిలేస్తే సరిపోయేది. కానీ దానిని పట్టుకుని లాగినంత మాత్రాన దక్కే ప్రయోజనం మాత్రం ఎవరికీ ఉండకపోవచ్చు. తిరుమల లడ్డూ తయారీ 350 ఏళ్లకు పైగానే సాగుతుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ లడ్డూ తయారీలో మాత్రం కల్తీ చేయడానికి సాహసించవు. కావాలంటే వేరే మార్గంలో డబ్బులు దండుకునే మార్గం చూసి ఉండవచ్చు కానీ, భక్తులకు అందించే ప్రసాదంలో మాత్రం అటువంటి నీచ చర్యలకు ఎవరూ పాల్పడరు. చివరకు సరఫరా చేసే కంపెనీలు సయితం లాభాపేక్షతో పాటు ఆధ్యాత్మికతతో ఉంటాయన్నది వాస్తవం. ?సుప్రీంకోర్టు స్వయంగా జోక్యం



చేసుకుని, సీబీఐ పర్యవేక్షణలో సిట్ విచారణ జరుపుతుంటే, దానికి సమాంతరంగా రాష్ట్ర ప్రభుత్వం మరో విచారణ కమిటీని వేయడం అంటే దీనిని లాగేందుకే పాలక పక్షం సిద్ధమయింది. ?కల్తీ జరిగింది అనేది వాస్తవమే అని సిట్ చార్జిషీట్ లో పేర్కొంది. అది సింథటిక్ నెయ్యి అని, అందులో చుక్క పాలు గానీ మీగడ గానీ లేవని తేలింది. అదొక ఘోరమైన నేరం అనడంలో సందేహం లేదు. అయితే ఆ నేరస్తులను శిక్షించడానికి సిట్ నివేదిక సరిపోతుంది. మళ్లీ కమిటీ వేసి సుదీర్ఘంగా సాగదీయడమే పనిగా పాలకపక్షం పెట్టుకున్నట్లు కనిపిస్తుంది. తిరుమలలో భక్తుల రద్దీ తగ్గలేదు. అంటే ప్రజలు నమ్మడం లేదనే అనుకోవాల్సిందని గుర్తుంచుకోవాలి. సిట్ నివేదిక ప్రకారం బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, అంతే తప్ప ఇక సాగదీయడం శ్రేయస్కరం కాదన్నది గుర్తుంచుకోవాలి.



## అమరావతి క్వాంటమ్ వ్యాలీ దేశానికి

# గేమ్ ఛేంజర్

- డిసెంబర్ నాటికి తొలి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ రానుందన్న చంద్రబాబు
- వచ్చే రెండేళ్లలో ఇక్కణ్నుంచే ప్రపంచానికి సరఫరా
- రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఉంది
- చరిత్ర రాయాలన్నా, తిరగరాయాలన్నా యువతకే సాధ్యం

**అమరావతి:** క్యాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయన్నారు. వచ్చే 40 ఏళ్ల అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇవన్నీ చేపట్టామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడారు, చరిత్ర సృష్టించాలన్నా దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యమన్నారు. క్వాంటం వేగంతో రాష్ట్ర యువత సాంకేతిక రంగంలో దూసుకెళు న్నారన్నారు. అమరావతిలో శంకుస్థాపన చేసిన క్వాంటం కంప్యూ టింగ్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 16న బిల్ గేట్స్ అమరావతికి రానున్నారని వెల్లడించారు. ప్రపంచానికి నూతన ఆవిష్కరణలు అందించే అన్ని అవకాశాలు మనవద్ద ఉన్నాయని ఉద్ఘాటించారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు రాష్ట్రానికి గేమ్ ఛేంజర్లు కానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రైతుల భూ త్యాగంతో నిర్మితమవుతున్న రాజధాని అమరావతి ప్రపంచానికి ఓ నమూనా అన్నారు. ప్రజలు మరో 30-4టఏళ్లు అదనంగా బతికేలా గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతి రూపుదిద్దుకుశీటోశీదని వెల్లడించారు. సాంకేతికత గొప్పతనాన్ని అందిపుచ్చుకునే ప్రధాని మనకు ఉండటం అదృష్టమని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ అందుబాటులోకి రానుందని స్పష్టం చేశారు. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్‌లు అమరావతి కేంద్రంగా తయారయి ప్రపంచానికి పంపిణీ అవుతాయన్నారు.

### ప్రజలు మరో 30 ఏళ్లు అదనంగా బతికేలా

"2030లోగా 2.5 లక్షలమంది క్వాంటం నిపుణులు కావాలి. దేశంలోని వంద మంది ఐటీ నిపుణుల్లో 35 శాతం మంది తెలుగువాళ్లే. క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలు ఏపీకి గేమ్ ఛేంజర్లు. ప్రజలు మరో 30 ఏళ్లు అదనంగా బతికేలా గ్రీన్‌ఫీల్డ్ రాజధాని. సాంకేతికత గొప్పతనం తెలిసిన ప్రధాని ఉండటం మన అదృష్టం. డిసెంబరు నాటికి అమరావతి కేంద్రంగా తొలి క్వాంటం కంప్యూటర్ రానుంది. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లు ఇక్కణ్నుంచే ప్రపంచానికి సరఫరా అవుతాయి. స్పేస్, డ్రోన్, ఎయిరోస్పేస్, మెట్‌డెక్, సెమీకండక్టర్, రోబోటిక్స్ సిటీలు వస్తున్నాయి. క్వాంటం వ్యాలీకి శంకుస్థాపన చేసిన ఈరోజు చరిత్రలో నిలిచిపోతుంది. మన యువత సాంకేతిక రంగంలో క్వాంటం వేగంతో దూసుకెళ్తోంది. ఈ క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ దేశానికి గేమ్ ఛేంజర్ కానుంది. ప్రపంచానికి సరికొత్త ఆవిష్కరణలు అందించే అవకాశాలు ఇక్కడే ఉన్నాయి. దేశానికి సరైన సమయంలో సరైన వ్యక్తి ప్రధానిగా ఉన్నారు. క్వాంటం మిషన్ కార్యకలాపాలు ఏపీ నుంచే ప్రారంభం కావాలని కోరా. టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ప్రతినిధులతో మాట్లాడా. ఒకట్రెండు నెలల్లోనే ఒప్పందాలు పూర్తి కావాలని కంపెనీలను కోరా. ఈ ఏడాది చివరినాటికి మొదటి క్వాంటం కంప్యూటర్ రావాలని చెప్పా. ఏప్రిల్ 14న ఇక్కడ మరో రెండు క్వాంటం సెంటర్లు ఏర్పాటు చేస్తాం" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. " రాష్ట్ర భవిష్యత్తు అంతా విద్యార్థులపైనే ఉంది. అందుకే నా ఆశలన్నీ విద్యార్థులపైనే. చరిత్ర రాయాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా యువతకే సాధ్యం. పని పట్ల నిబద్ధతకు పెట్టింది పేరు ప్రొఫెసర్ కామకోటి. క్వాంటం ప్రాజెక్టుకు ఇప్పుడే శంకుస్థాపన చేసుకున్నాం. హైటెక్ సిటీ హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్‌గా మారింది. అమరావతిలో క్వాంటం వ్యాలీకి జితేంద్రసింగ్ శంకుస్థాపన చేశారు. అమరావతి కూడా జితేంద్రసింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటుంది. భవిష్యత్తులో ఇక్కడినుంచే ఉత్పత్తి, సరఫరా చేస్తాం. ఐటీ శాఖను మంత్రి లోకేశఅ సమర్థంగా నిర్వహిస్తున్నారు."

### ఏఐని అందిపుచ్చుకుని అద్భుతాలు

కుప్పంలో ఏడో తరగతి విద్యార్థి ఏఐని అందిపుచ్చుకుని అద్భుతాలు సృష్టించారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. రాష్ట్రంలోని 50లక్షల మంది యువత ఏఐ నేర్చుకుని అద్భుతాలు సృష్టించాలన్నారు. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, మెడ్ టెక్, స్పేస్ సిటీలు లాంటివి రాష్ట్రంలో అందుబాటులో తెస్తున్నామని వెల్లడించారు. అవకాశాలను అందిపుచ్చుకునేలా రాష్ట్రంలో అన్ని మౌళిక సదుపాయాలు ఉన్నాయని స్పష్టం చేశారు. భారతదేశపు క్వాంటం భవిష్యత్తు కేంద్రంగా అమరావతి నిలవనుండటం చారిత్రాత్మకమని సీఎం చంద్రబాబు అన్నారు.

# కదిలిపోయిన పవన్ కల్యాణ్

**అమరావతి:** "పవన్ సర్.. రోజూ బురదలో నడుస్తూ స్కూలుకు వెళ్లలేకపోతున్నాం. దయచేసి మా ఊరికి రోడ్డు వేయండి" అంటూ విద్యార్థులు చేసిన విన్నపం ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కదిలించింది. సామాజిక మాధ్యమాల్లోని ఒక వీడియోలో విద్యార్థులు పడుతున్న వేదనను చూసి చలించిపోయిన ఆయన, తక్షణమే స్పందించి గంటల వ్యవధిలోనే రోడ్డు నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే, కొండాపురం మండల పరిధిలోని గజ్జులవారిపల్లి గ్రామ విద్యార్థులు పాఠశాలకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే ఆ దారి బురదమయంగా మారి నరకాన్ని తలపిస్తోంది. తమ గోడును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో, వారు తమ కష్టాలను వివరిస్తూ ఒక వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. శుక్రవారం ఈ వీడియో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది. విద్యార్థుల ఆవేదనను చూసిన ఆయన వెంటనే నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన అంచనాలను వెంటనే రూపొందించి, పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి 1.6 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 86 లక్షలతో అంచనాలు సిద్ధం చేసి, పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే గజ్జులవారిపల్లి విద్యార్థులకే కాకుండా, పొలాలకు వెళ్లే రైతులకు కూడా ఏళ్లనాటి కష్టాలు తీరనున్నాయి. ఇదిలా ఉండగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటికే 'పల్లెపండగ 1.0, 2.0', సాస్కి నిధులతో కలిపి సుమారు రూ. 55 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుల కింద మొత్తం 641 రోడ్ల నిర్మాణం జరుగుతోంది. వీటికి అదనంగా, తాజాగా విద్యార్థుల అభ్యర్థన మేరకు గజ్జులవారిపల్లి రోడ్డును ప్రత్యేకంగా మంజూరు చేయడం గమనార్హం.

# మండల స్థాయిలోనే ప్రజా సమస్యల పరిష్కారం

-- ప్రతి సోమవారం 'మండల ప్రజావాణి'

-- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ ఫిబ్రవరి7( సమయం న్యూస్):** జిల్లా ప్రజలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మండల స్థాయిలోనే మండల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇక నుండి ప్రతి సోమవారం మండల ప్రజావాణి కార్యక్రమం సంబంధిత ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన అవసరం లేకుండా, తమ మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమాచార సహాయక కేంద్రం (ఐఎఫ్సి) లోనే ఫిర్యాదులను సులభంగా డిజిటల్ విధానంలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదు నమోదు అనంతరం రసీదు పొందడంతో పాటు సంబంధిత అధికారిని వ్యక్తిగతంగా కలిసి తమ సమస్యను వివరించే అవకాశం ఉంటుందని చెప్పారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారి 30 రోజుల్లోగా చర్య తీసుకున్న నివేదిక (ూు=) సమర్పించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మండల కార్యాలయానికి వెళ్లలేని వారు ఇంటి నుండే ఆన్‌లైన్ ద్వారా తమ ఫిర్యాదులను నమోదు చేసుకునే సదుపాయం కూడా కల్పించబడిందన్నారు. ఇందుకోసం https://prajavani .cgg.gov.in/ వెబ్‌సైట్‌లో Adilabad Pilot లింక్ ద్వారా ఫిర్యాదులు నమోదు చేయవచ్చని, అదే లింక్ ద్వారా ఫిర్యాదు స్థితి, అధికారుల జవాబులను కూడా పరిశీలించవచ్చని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు కేంద్రంలో పెన్షన్లు, ఉపాధి హామీ, రేషన్ కార్డులు, రైతు బీమా, భూ సమస్యలు, తాగునీటి సమస్యలు తదితర ప్రజా సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించబడతాయని తెలిపారు. కావున జిల్లా ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# అధికార పార్టీకి ఓటేయ్యండి అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి

- 30వ వార్డు ఇంచార్జ్ అక్బర్ బాబా ఆధ్వర్యంలో
- వార్డు అభ్యర్థి మేహెరాజ్ బేగం (అప్పు) ఇంటింటి ప్రచారం



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా పట్టణంలోని వార్డ్ నెంబర్ 30 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేహెరాజ్ బేగం (అప్పు) కు ఓటేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రచారం చేస్తూ నన్ను ఆశీర్వదించాలనీ,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉంటే తాండూర్ పట్టణం లోని 30వ వార్డు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి నాయకత్వంలో మరింతగా అభివృద్ధి చేస్తామన్నారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా 'ప్రేరణ' ఉత్సవం

విద్యార్థుల్లో జాతీయ సమగ్రత పెంపొందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ ఫిబ్రవరి7(సమయం న్యూస్). :** విద్యార్థుల్లో జాతీయ సమగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా 'ప్రేరణ' ఉత్సవం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం స్థానిక కేంద్రీయ విద్యాలయం ఆవరణలో నిర్వహించిన జిల్లా స్థాయి 'ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి, వారిని ఉన్నత లక్ష్యాల దిశగా ప్రోత్సహించేందుకు 'ప్రేరణ' ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇటీవల బోథ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో బాలికల కోసం మూడు రోజుల పాటు జిల్లా స్థాయి క్రీడా, సాంస్కృతిక పోటీలను 'ప్రేరణ' పేరుతో విజయవంతంగా నిర్వహించినట్లు గుర్తుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 40 పాఠశాలల నుంచి ఎంపికైన విద్యార్థులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారని తెలిపారు. వ్యాసరచన, వక్తృత్వం, పాటలు, నాటికలు, డ్రాయింగ్, పెయింటింగ్ వంటి విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ముఖ్యంగా భారతదేశ దార్శనికత వికసిత్ భారత్--2047, నేను ప్రేరణకు ఎందుకు ఎంపిక కావాలి?' అనే అంశాలపై విద్యార్థులు తమ ప్రతిభను చాటారని వివరించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఒక బాలుడు, ఒక బాలికను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసి గుజరాత్‌లోని వాద్ నగర్ పంపనున్నట్లు తెలిపారు. అక్కడ గుజరాత్ సంస్కృతిని తెలుసుకోవడంతో పాటు తెలంగాణ, ఆదిలాబాద్ గొప్పతనాన్ని ఇతర రాష్ట్రాల విద్యార్థులతో పంచుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. అలాగే గౌరవ ప్రధానమంత్రితో లేఖల ద్వారా సంభాషించే అరుదైన అవకాశం కూడా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ అశోక్, జిల్లా సైన్స్ అధికారి భాస్కర్, క్వాలిటీ కోఆర్డినేటర్ అజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భూ రి సర్వే కు రైతులందరూ సహకరించాలి

- కోస్గి తహసిల్దార్ బక్క శ్రీనివాస్



**కొత్తపల్లి మండలం, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** భూ రీ సర్వే కు రైతులందరూ సహకరించాలని కోస్గి తహేసిల్దార్ బక్క శ్రీనివాస్ తెలిపారు. శనివారం నారాయణపేట జిల్లా కోస్గి మండలం కొత్తపల్లి గ్రామంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో పునసర్వేపై అవగాహన కల్పించారు. సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండాలని రెవెన్యూ అధికారులు సర్వే అధికారులు వస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం లో ఉన్న కోసిగి మండలం కొరకు ఉన్నతాధికారులు కూడా రావచ్చని తెలిపారు. అందుకు రైతులు అవగాహన కలిగి అందుబాటులో ఉండాలని అని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ .ఐ. జి .పి. ఓ .లు ఏడి .ఎస్.ఎల్.ఆర్ మండల సర్వేయర్, సర్పంచ్, వార్డ్ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ అజీజ్ నగర్ లో ఎన్నికల ప్రచార జోరు



**చేవెళ్ల,ఫిబ్రవరి:07:( సమయం న్యూస్) :** కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి ప్రచారంలో పాల్గొన్న చేవెళ్ళ మాజీయూ ఎంపీ గౌరవ శ్రీ గడ్డం రంజిత్ రెడ్డి , రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి , చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ , రంగా రెడ్డి జిల్లా మాజీ చైర్ పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి , ఇన్చార్జి ఫహీంమొయినాబాద్ 6 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల తరపున విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనుభవజ్ఞులైన 6 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి అంతంగారి నరసింహ చెయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ మాటల పార్టీ కాదని, ప్రజల కోసం పనిచేసే కార్యాచరణ గల పార్టీ అని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వం ఇదేనని స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా మొయినాబాద్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలిపారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన మున్సిపల్ సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతగా పరిష్కరిస్తోందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయని కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలదేనని పిలుపునిచ్చారు. మరియు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలోకి వచ్చిందని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి స్పష్టమైన విజన్, ధైర్యమైన నిర్ణయాల వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు, అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. మొయినాబాద్ అభివృద్ధి కాంగ్రెస్ చేతుల్లోనే సాధ్యమని స్పష్టంగా ప్రకటించారు.

ప్రజల కష్టాలు తెలిసిన, గల్లీ గల్లీ తిరిగి పని చేసే నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే ఉందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయడం అంటే అభివృద్ధికి, పారదర్శక పాలనకు ఓటు వేయడమేనని ప్రజలకు సందేశం ఇచ్చారు.

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయాలంటే మున్సిపల్ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , టీ పి సి సి కార్య దర్శులు రామ్ రెడ్డి , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , వెంకట్ రెడ్డి , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య వైస్ ప్రెసిడెంట్ రవీందర్ రెడ్డి మహేందర్ రెడ్డి , జైపాల్ రెడ్డి , గణేష్ గౌడ్ , కిరణ్ , బాలకృష్ణ రెడ్డి , కృష్ణ రెడ్డి , వెంకట్ రెడ్డి , వెంకటేష్ , బర్ల యాదయ్య గారు సుభాష్ చంద్రబోస్ , కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొనిప్రచారాన్ని విజయవంతం చేశారు.

# పారిశ్రామిక హబ్‌గా ఆదిలాబాద్‌ను తీర్చిదిద్దుతాం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**అదిలాబాద్ ఫిబ్రవరి07( సమయం న్యూస్) :** జిల్లాలో ఉన్న అపారమైన పారిశ్రామిక సామర్థ్యాన్ని వినియోగించి, రాబోయే రోజుల్లో కీలక పారిశ్రామిక కేంద్రంగా ఆదిలాబాద్ ను అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం స్థానిక మంగళమూర్తి కన్వెన్షన్ హాల్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇంటరాక్టివ్ సెషన్ ఆన్ ఇండస్ట్రియల్ పొటెన్షియల్ ఆఫ్ ఆదిలాబాద్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక వేత్తలు ఎదుర్కొంటున్న విద్యుత్ ఖర్చులు, సబ్సిడీల వంటి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రవాణా సౌకర్యాల మెరుగుదలలో భాగంగా ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు, ఇందుకు భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందన్నారు. జిల్లాలో సుమారు 10,000 ఎకరాల్లో భారీ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, దీని ద్వారా నిరుద్యోగులకు విస్తృత స్థాయిలో ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని చెప్పారు. పత్తి ఉత్పత్తి ఎక్కువగా ఉండే జిల్లాగా ఆదిలాబాద్‌కు కాటన్ ఆధారిత పరిశ్రమలకు మంచి అవకాశాలున్నాయని, పత్తి వ్యర్థాల నుంచి బ్రిక్వెట్స్, పెల్లెట్స్ తయారు చేసే గ్రీన్ ఇండస్ట్రీలకు జిల్లా అనుకూలమన్నారు. అలాగే కుంటాల, పొచ్చెర జలపాతాలు, నాగోబా ఆలయాన్ని కలుపుతూ టూరిజం సర్క్యూట్ అభివృద్ధికి పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంలో పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. స్థానిక స్వయం సహాయక సంఘాలు తయారు చేసే డోక్రా ఆర్ట్ వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పించేందుకు డిజిటల్ మార్కెటింగ్ వినియోగించాలని సూచించారు. ఐటీ టవర్ పూర్తితో సాఫ్ట్‌వేర్ రంగంలో జిల్లా ముందడుగు వేస్తుందని, స్థానిక యువతకు ఐటీ ఉద్యోగావకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ ఐ ప్రతినిధులు శివప్రసాద్ రెడ్డి, సంజీవ్ దేశ్‌పాండే, సురేందర్ రావు, సమీఉద్దిన్, గౌతమ్ రెడ్డి, స్థానిక పరిశ్రమల సంఘాల సభ్యులు, గిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.




# 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

- కౌంటింగ్ ప్రక్రియను సజావుగా, ప్రశాంతంగా నిర్వహించాలి
- సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్

**కామారెడ్డి ఫిబ్రవరి7( సమయం న్యూస్).:** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్, అదనపు కలెక్టర్లు విక్టర్, మధుమోహన్ లు పాల్గొని కౌంటింగ్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ, కౌంటింగ్ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు. కౌంటింగ్ సమయంలో ప్రతి దశలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు అవకాశం లేకుండా సమన్వయంతో పని చేయాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. అలాగే ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ, తమ విధులను నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వహించాలని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ట్రైనర్లు తడ్వాయి శ్రీనివాస్, నర్సింగరావు పాల్గొని, ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, విధి విధానాలు, చెక్ లిస్టులు, వివిధ ఫారాలు, లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, లోపాలు తలెత్తకుండా పాటించాల్సిన అంశాలను సవివరంగా వివరించి అవగాహన కల్పించారు. అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పూర్తి నిష్పక్షపాతత్వం, పారదర్శకతతో పాటు ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా పాటించడం అత్యంత అవసరమని సూచించారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా అమలు చేస్తూ, ఎలాంటి చిన్న తప్పిదానికి కూడా అవకాశం లేకుండా విధులు నిర్వర్తించాలని అధికారులను ఆదేశించారు. కౌంటింగ్ సూపర్వైజర్లు మరియు అసిస్టెంట్ సూపర్వైజర్లు ఎన్నికల ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి, తమ బాధ్యతలను అత్యంత జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో, చట్టబద్ధంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అవగాహన కౌంటింగ్ సిబ్బందికి కల్పించబడిందని, ఏవైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అవగాహన పెంపొందించడంలో EPTRI కీలక పాత్ర పోషించాలి .

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు

**హైదరాబాద్ ఫిబ్రవరి7( సమయం న్యూస్).:** . పర్యావరణ మార్పులపై పరిశోధన, ఇంటర్న్ షిప్ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ పై అవగాహన తరగతులు, జీచీఖ, ూంఖుఅఖు యూనివర్సిటీలలో విద్యార్థులతో అవగాహన కార్యక్రమాలు, పబ్లికేషన్స్ ప్రచురణలు మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. (ఖుూ=×) బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం నేడు డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ చైర్మన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. రామకృష్ణారావు గారు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ, రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ, వాతావరణ మార్పులపై అవగాహన పెంపొందించడంలో ఖుూ=× కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. పరిశోధన, శిక్షణ, సామర్థ్య వృద్ధి కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఖుూ=× ద్వారా అమలవుతున్న ప్రస్తుత కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలు, శిక్షణా కార్యక్రమాలు, పరిశోధన ప్రాజెక్టులు, మానవ వనరుల అభివృద్ధి, ఆర్థిక అంశాలపై బోర్డ్ సభ్యులతో విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు అనుగుణంగా పర్యావరణ అనుకూల కార్యక్రమాలను వేగవంతం చేయాలని, వివిధ శాఖలతో సమన్వయం పెంచాలని ఆయన సూచించారు. పరిశ్రమలు, పట్టణాభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, నీటి, వాయు కాలుష్య నియంత్రణ, పచ్చదనం పెంపకం వంటి అంశాల్లో ఖుూ=× మరింత చురుకైన పాత్ర పోషించాలని సమావేశంలో చర్చించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో పర్యావరణ పరిరక్షణ చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి టి.కె. శ్రీదేవి, బోర్డ్ మెంబర్స్, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహనతోనే సురక్షిత సమాజం

**కరీంనగర్ ఫిబ్రవరి07( సమయం న్యూస్). :** చట్టాల పట్ల అవగాహన లేని కారణంగా చాలా మంది నేరాల బాట పడుతున్నారని, విద్యార్థి దశ నుంచే న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకుంటే సురక్షిత సమాజం ఏర్పాటవుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పిలుపునిచ్చారు. కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణా మోడల్ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలతో 'న్యాయ విజ్ఞాన సదస్సు' ను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాపాడుకుంటూనే, పౌర బాధ్యతలను నెరవేర్చాలని వారు సూచించారు. న్యాయం కేవలం ధనవంతులకే కాదని పేదలకు కూడా అందుబాటులో ఉండాలనే ఉద్దేశ్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందిస్తుందని వివరించారు. సదస్సులో పాల్గొన్న ప్యానల్ న్యాయవాదులు పలు అంశాలపై ప్రసంగించారు. మత్తు పదార్థాల సేవనం ఒక సామాజిక రుగ్మత అని న్యాయవాదులు పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల వల్ల విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం సరదా కోసం మొదలయ్యే అలవాటు, చివరకు నేరాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని సెక్షన్ల గురించి వివరిస్తూ, మత్తు పదార్థాల రవాణా చేసినా లేదా వినియోగించినా బెయిల్ రావడం కష్టమని, కఠిన కారాగార శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. విద్యార్థులు అటువంటి అలవాట్లకు దూరంగా ఉంటూ, తమ స్నేహితులను కూడా చైతన్యపరచాలని కోరారు. ప్రస్తుత స్మార్ట్ ఫోన్ యుగంలో ఆన్‌లైన్ నేరాలు పెరిగిపోతున్నాయని న్యాయవాదులు ఆందోళన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు రకరకాల ఆశలు చూపి బ్యాంక్ ఖాతాలను ఖాళీ చేస్తున్నారని, ఓటిపి (ఓ్యూ)లు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచితుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థినులు వ్యక్తిగత ఫోటోలను ఇంటర్నెట్‌లో పెట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒకరిని కించపరుస్తూ పోస్ట్‌లు పెట్టినా, అసభ్యకర సందేశాలు పంపినా ఐటి చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సైబర్ వేధింపులకు గురైతే తక్షణమే '1930' నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు ర్యాంకుల కోసం, మార్కుల కోసం తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, ఇది వారి ఎదుగుదలకు ఆటంకమని న్యాయవాదులు అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిడిని జయించడానికి క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అవసరమని వివరించారు. వైఫల్యం ఎదురైనప్పుడు పిరికిపంద చర్యలకు పాల్పడకుండా, సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. ప్రణాళికాబద్ధమైన చదువు, క్రీడలు, మరియు పెద్దల సలహాలు తీసుకుంటే ఒత్తిడిని అధిగమించి అద్భుతమైన విజయాలు సాధించవచ్చని విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా ఉంటేనే అనుకున్న విజయాలు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సభ్యులు, న్యాయవాదులు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్రప్రకాష్ రెడ్డి, ఏ. కిరణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, కొడిమ్యాల శ్రీనివాస్, ప్యానెల్ న్యాయవాదులు కీర్తి శ్రీధర్, బొజ్జ శ్రీలక్ష్మి, అశ్విని, యస్. ప్రవీణ్ కుమార్, ఏ. వెంకటేష్, కే. ఆనంద్ భాస్కర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సదస్సు తమకు ఎంతో జ్ఞానాన్ని అందించిందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమానంతరం అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.

# పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**కొత్తగూడెం ఫిబ్రవరి07( సమయం న్యూస్)** పెరటి కోళ్ల పెంపకం ద్వారా గ్రామీణ కుటుంబాలకు తక్కువ పెట్టుబడితో అదనపు ఆదాయ సమకూరుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ ఎస్సీ కాలనీలో గ్రామీణ కుటుంబాల జీవనోపాధి స్థాయి మెరుగుదల లక్ష్యంగా నిర్వహించిన పెరటి కోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ అవసరాలకు సరిపడా ఆదాయం లభించడంతో పాటు పోషక విలువలు గల ఆహారం కూడా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. లబ్ధిదారులు కోళ్లను శ్రద్ధతో, సరైన సంరక్షణతో పెంచుతూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 50 యూనిట్లను గాను, 50 మంది మహిళా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 20 చొప్పున కోడి పిల్లలను పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రతి లబ్ధిదారులకి 10 కిలోల కోళ్ల దాణా తో పాటు అవసరమైన ఫీడర్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పెరటి కోళ్ల పెంపకంలో పాటించాల్సిన ప్రాథమిక అంశాలు, కోళ్లకు అందించాల్సిన ఆహారం, నివాస ఏర్పాట్లు, వ్యాధుల నివారణ, టీకాల నిర్వహణ తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. ఎన్ఎంఆర్ఐ, హైదరాబాద్‌కు చెందిన సీనియర్ సైంటిస్ట్ డా. యోగేష్ దడేకర్ మాట్లాడుతూ పెరటి కోళ్ల పెంపకం ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని వివరించారు. ఐడీఓ గట్టుమల్ల డా. కపిల్ శర్మ పెరటి కోళ్ల పెంపకాన్ని దీర్ఘకాలిక జీవనోపాధిగా అభివృద్ధి చేసుకునే విధానాలపై విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో రామవరం పశు వైద్యులు డాక్టర్ ఆనందరావు, సంబంధిత శాఖల అధికారులు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, గ్రామస్తులు మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.

# మిషన్ పదవ తరగతి పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి.




**కొత్తగూడెం ఫిబ్రవరి7( సమయం న్యూస్).:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన మిషన్ పదవ తరగతి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి శనివారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి నాగలక్ష్మి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ చేపట్టిన "మిషన్ పదవ తరగతి" కార్యక్రమం అభినందనీయమని తెలిపారు. చదువుతోనే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ప్రతిభావంతులైన విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలు గొప్ప ప్రోత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. మన జిల్లాలోని 111 ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం రూ. 2.2 కోట్ల నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయనున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా మొదటి స్థానాన్ని సాధించిన విద్యార్థికి రూ. 5 లక్షలు, రెండవ స్థానానికి రూ. 3 లక్షలు, ప్రతి జిల్లా టాపర్‌కు రూ. 2 లక్షలు, రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల టాపర్లకు రూ. 1 లక్ష చొప్పున, అలాగే 612 మండలాల టాపర్లకు రూ. 10 వేల చొప్పున నగదు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ 2026 మార్చిలో జరిగే పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వంతో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలు విద్యారంగానికి తోడ్పడటం అభినందనీయమని , విద్యార్థులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈడీఎం సైదేశ్వర రావు , శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ప్రతినిధులు శ్రీహరిరావు, మేనేజర్ ఉపేందర్, ఎగ్జిక్యూటివ్ జగదీష్, సంబంధిత సిబ్బంది, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చీఫ్ మెడికల్ అధికారి ఫహీమ్ ఘనంగా పదవి విరమణ సన్మానం.

**మహబూబ్ నగర్ ఫిబ్రవరి07( సమయం న్యూస్). :** నిజామియా టి. బి. కాలేజి చీఫ్ మెడికల్,క ఆఫీసర్ గా జనవరి 31 న పదవీ విరమణ పొందిన డా. ఎం. ఏ . ఫహీశీ కుమహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోనిఆయుర్వేద వైద్యశాలలోడిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయూష్ జిల్లా వైద్యాధికారులు పదవీ విరమణ సన్మానం డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆయూష్ జిల్లా వైద్యాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమములో డా. యం చంద్రశేఖర్, సినియర్ మెడికల్ ఫీపర్ ఐతీ. రూత్, సినియర్ మెడికల్ ఆఫిసర్, ఐతీ. సురేష్ చౌహన్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ మేనేజర్ గ అద్వర్యంలో ఆయన మహబూబ్ నగర్ జిల్లాలో ఆయుష్ మెడికల్ కళాశాలలో 17 సంవత్సరం లు సుదీర్ఘంగా సేవలు అందించి చీఫ్ మెడికల్ ఆఫీసర్ గా పదవీ విరమణ పొందారని తెలిపారు. ఈ కార్యక్రమములో వైద్యాధికారులు, స్థానికులు సబ్బంది ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు






# 31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి మహేష్ సింగ్ ఇంటింటి ప్రచారం

**తాండూర్ మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపాలిటీలోని 31వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. కాంగ్రెస్ అభ్యర్థి మహేష్ సింగ్ ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. ప్రజల మధ్యకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, ఇందిరమ్మ ఇండ్ల వంటి పనులను ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో 31వ వార్డులో కాంగ్రెస్ గెలుపుపై పార్టీ శ్రేణుల్లో నమ్మకం మరింత బలపడింది. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు ఎన్నికల అధికారులకు శిక్షణ

- మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, కౌంటింగ్
- సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ కు శిక్షణ కార్యక్రమం పూర్తయిందని
- జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ తెలిపారు.

**మెదక్ ఫిబ్రవరి7( సమయ్దం న్యూస్) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు–2026 లో భాగంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి శనివారం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ కు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేందుకు కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ ప్రతి అంశంపైన సంపూర్ణంగా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు.. ఈ శిక్షణ కార్యక్రమంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అనుసరించాల్సిన విధానం, లెక్కింపు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ బాక్స్ ల ద్వారా పోలైన ఓట్ల లెక్కింపు ఏవిధంగా చేపట్టాలి, కౌంటింగ్ టేబుల్స్, రౌండ్లు వారిగా ఫలితాలు వెల్లడిలో కౌంటింగ్ సూపర్వైజర్స్ తిసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏజేంట్లు, అభ్యర్థులతో వ్యవహరించాల్సిన తీరు వంటి అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకుని ఓట్ల లెక్కింపు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహం వచ్చినా వెంటనే పై అధికారులను సంప్రదించాలని ఆయన తెలిపారు. నాలుగు మున్సిపాలిటీలకు కలిపి 31 కౌంటింగ్ సూపర్వైజర్స్ ,62 కౌంటింగ్ అసిస్టెంట్స్ ను నియమించుకోవడం జరిగిందని ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఒక రిటర్నింగ్ అధికారికి ఒక టేబుల్ చొప్పున నాలుగు మున్సిపాలిటీలకు 26 టేబుల్స్ ఏర్పాటు చేసి కౌంటింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు సూచించారు. ఫిబ్రవరి– 13 న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుందని, సిబ్బంది అందరూ ఐడి కార్డులు ధరించి ఫిబ్రవరి 13వ తారీకు ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల వద్దకు చేరుకోవాలని అన్నారు. ఉదయం 8 గంటలకల్లా మున్సిపల్ పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు దశలలో బ్యాలెట్ బాక్స్ ల ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతుందని, మొదటి దశలో ప్రాథమిక కౌంటింగ్ , రెండవ దశలో వివరణాత్మక కౌంటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కౌంటింగ్ ఏజేంట్ల వివరాలు అందిన వారికే ఆర్వోలు ఏజేంట్లగా గుర్తింపు కార్డులు జారిచేయాలన్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో తరచుగా ఎదురయ్యే వివిధ సంఘటనలను ఏ విధంగా పరిష్కరించాలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కౌంటింగ్ సూపర్వైజర్స్ కౌంటింగ్ అసిస్టెంట్ కు అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కౌంటింగ్ సూపర్వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఫిబ్రవరి 11న పబ్లిక్ హాలిడే

-- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి, ఫిబ్రవరి 07 ( సమయం న్యూస్).:** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు -- 2026 సందర్భంగా ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేందుకు, జిల్లాలో ఎన్నికలు నిర్వహించనున్న మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11 (బుధవారం) నాడు ప్రభుత్వ సెలవుగా ప్రకటించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11న ఎన్నికలు జరగనున్న సంగారెడ్డి, సదాశివపేట, కోహిర్, జహీరాబాద్, నారాయణఖేడ్, జిన్నారం, ఆందోల్--జోగిపేట, ఇస్నాపూర్, ఇంద్రేశం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీల పరిధిలోని అన్ని ప్రభుత్వార్యాల యాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ--ప్రైవేటు సంస్థలు, వ్యాపార సంస్థలకు పబ్లిక్ హాలిడే వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికలు జరగనున్న సంబంధిత మున్సిపాలిటీల పరిధిలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు మరియు వ్యాపార సంస్థల (ఫర్మ్‌లు)లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలానెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్, 1881 ప్రకారం వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల పోలింగ్ నిర్వహణకు వినియోగించే అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలకు ఫిబ్రవరి 10 (మంగళవారం) నాడు కూడా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఓట్ల లెక్కింపు కోసం వినియోగించే ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల భవనాలకు లెక్కింపుకు ముందు రోజు అయిన ఫిబ్రవరి 12 (గురువారం) మరియు లెక్కింపు రోజు ఫిబ్రవరి 13 (శుక్రవారం) రెండు రోజుల పాటు లోకల్ హాలిడే వర్తిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి ఓటరు తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కోరారు.

# సిబ్బంది పనితీరుపై అధికారులతో ఆరా

- విధులు, బాధ్యతలను గుర్తు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ఫిబ్రవరి7( సమయం న్యూస్) :** కలెక్టరేట్ కార్యాలయంలోని పలు వివిధ శాఖల కార్యాలయా లను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్ఐసీ కార్యాలయం తో పాటు డిఆర్డిఓ, సివిల్ సప్లై, సంక్షేమ శాఖ , కార్యాలయాలను పరిశీలిస్తూ . అధికారులు సిబ్బంది పనితీరును ఆరా తీశారు. కార్యాలయాల్లో సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవుతూ ఆ శాఖ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యాలయాలు పరిశీలనలో కలెక్టర్ వెంట డి. ఆర్. ఓ భుజంగరావు డిఆర్డిఓ శ్రీనివాసరావు,, ఏవో యూనస్, సూపరింటెంట్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలేపల్లి ఎల్లమ్మ దేవస్థానంలో బ్రహ్మోత్సవ కమిటీ ఏర్పాటు



**దూద్యల్ మండలం, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** పోలేపల్లి గ్రామములో పోలేపల్లి ఎల్లమ్మ దేవస్థానంలో బ్రహ్మోత్సవ కమిటీ సభ్యులు గా ముచ్చటి వేంకటేష్, ఎదుల నర్సిములు, కోడిగంటి వేంకటయ్య గౌడ్,కోత్తుర్ రాములు,బ్యాగారి నర్సిములు,సున్నల లక్ష్మి,కోండని ముని కుమార్, దోరేమోని మల్లేష్ తో ప్రమాణ స్వీకారం చేయించారు దేవస్థానం మేనేజర్ రాజేందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెంద్రయ్య, గ్రామ పెద్దలు, యువత,పూజారులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలి

● జిల్లాకలెక్టర్




**మెదక్ ఫిబ్రవరి7( సమయం న్యూస్)**పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను ఆదేశించారు. తూప్రాన్ మున్సిపాలిటీకి సంబంధించి తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ను మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలి ంచారు. తూప్రాన్ మున్సిపాలిటీ కి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు వీలుగా తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. ఓటర్ జాబితా నెంబర్,, ఓటర్ జాబితాలో సీరియల్ నెంబర్ను పరిశీలించారు, పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు డ్యూటీ ఆర్డర్ తో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘం గుర్తింపు కార్డు తీసుకుని రావాలని సూచించారు.. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతగా జరిగేలా చూడాలని, ప్రతీ అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ పలు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

-- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ఫిబ్రవరి7( సమయం న్యూస్).:** ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మాతా, శిశు ఆసుపత్రిని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ వార్డులు, ఆపరేషన్ థియేటర్, రక్తపరీక్షల గది, స్కానింగ్ కేంద్రం, టీకాల గది, చిన్నారులకు పాలిచ్చే గది, మందుల గది, మరుగుదొడ్లు తదితర విభాగాలను పరిశీలించారు. పలు రిజిస్టర్లను తనిఖీ చేసి, అన్ని విభాగాల్లో రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అవసరమైన టీకాలు, మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య విభాగాన్ని పరిశీలించి, నవజాత శిశువులకు మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రిలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు త్రాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. చికిత్సల కోసం వచ్చిన మహిళలతో మాట్లాడిన కలెక్టర్, ఆసుపత్రి లో అందుతున్న వైద్య సేవలపై వాకబు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలతో మెరుగైన వైద్యం అందుతుందని భరోసా కల్పించారు. పార్కింగ్ సమస్యలు లేకుండా చూడాలని, భద్రతా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఆర్ఎంవో రమేష్, విభాగాధిపతి సరోజ, ప్రోగ్రాం ఆఫీసర్ సౌమ్య, డిప్యూటీ నర్సింగ్ సూపరింటెండెంట్ ధనలక్ష్మి, తహసిల్దార్ రాజు, వైద్యులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం వినియోగించుకోవాలి

● జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, ఫిబ్రవరి 7: ( సమయం న్యూస్ ) :** మున్సిపాలిటీల పరిధిలో ఓటరుగా నమోదై ఉండి, ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న జిల్లా, ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు (ఫిబ్రవరి 8న) ఆదివారం ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు మునిసిపాలిటీల పరిధిలో కేటాయించిన ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఖమ్మం రూరల్ ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, మధిర మున్సిపాలిటీలో మధిర ఎంపీడీవో కార్యాలయం మీటింగ్ హాల్ లో, కల్లూరు మున్సిపాలిటీలో కల్లూరు జిహెచ్ఎస్ లో, వైరా మున్సిపాలిటీలో వైరా తహసీల్దార్ కార్యాలయంలో, సత్తుపల్లి మున్సిపాలిటీలో సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ లు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు తమకు కేటాయించిన కేంద్రాలలో తప్పనిసరిగా హాజరై పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, సంబంధిత శాఖాధికారులు ఈ సమాచారాన్ని తమ శాఖ సిబ్బందికి అత్యవసరంగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎర్రమన్న గుట్ట చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలలో 1,57,000/- విలువ గల వస్త్రాలు, 2.89 లక్షల నగదు పట్టివేత

నారాయణపేట టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు

జిల్లా ఎస్పీ డాక్టర్. వినిత్ ఐపీఎస్ అదేశాలమేరకు



**నారాయణపేట, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :**మున్సిపల్ ఎన్నికల నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకునారాయణపేట పట్టణ పరిధిలోని ఎర్రమన్న గుట్ట చెక్‌పోస్ట్ వద్ద టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా గుర్మిట్కల్ నుండి నారాయణపేట వైపు వస్తున వాహనంలో రూ. 1,57,420/- విలువ గల దుస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుస్తులు 1)మహమ్మద్ తాకి o/శీ అసదుల్లా, 2)వీణ నవాజ్, (గుర్మిట్కల్‌కు చెందిన వారు)తరలిస్తుండగా పట్టుకొని, మున్సిపల్ ఎన్నికల నిబంధనల మేరకు గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. అదేవిధంగా, చెక్‌పోస్ట్ తనిఖీల సమయంలో అనుమానాస్పదంగా నగదు తరలిస్తున్న ఇద్దరి వద్ద నుంచి నగదును స్వాధీనం చేసుకున్నారు. వారి వివరాలు. 1) మల్లికార్జున, బలిచక్రం, గుర్మిట్కల్ -- రూ. 1,80,000/- 2)వీణ జాఫర్ o/శీ అబ్దుల్ అబిజ్ -- రూ. 1,09,300/- మొత్తం రూ. 2,89,300/- నగదును సీజ్ చేసి, ఎన్నికల నియమావళి ప్రకారం గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనుమతులు లేకుండా నగదు లేదా వస్తువులు తరలించరాదని హెచ్చరించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంత వరకు చెక్‌పోస్ట్‌ల వద్ద వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# మన బిడ్డల కోసం తన బిడ్డల భవిష్యత్తు ఆలోచించని త్యాగాధని మాత రమాబాయి




**ఖమ్మం, ఫిబ్రవరి 7 : ( సమయం న్యూస్ ) :** మన బిడ్డల కోసం తన బిడ్డల భవిష్యత్తును ఆలోచించని త్యాగ ధని మాత రమాబాయి అని పలువురు వక్తలు కొనియాడారు. భారతదేశం వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అవసమని గుర్తించి , నిరంతరం శ్రమించిన రమాబాయి కారణంగానే మనకు భారత రాజ్యాంగం రచించే అవకాశం అంబేద్కర్ కు లభించిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక వైయస్సార్ కాలనీ లో జయంతి కార్యక్రమాన్ని వీర నారీమణుల ఆశయ సాధన సమితిసంఘం ఆధ్వర్యంలో ఆ సంఘ ఉపాధ్యక్షురాలు భూక్యజ్యోతి అధ్యక్షతన కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని ప్రసంగాలు చేశారు. తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. వీర వనిత రమాబాయి చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి మాట్లాడుతూ జీవితం లో ఎన్నో కష్టాలు వచ్చిన వాటిని ఎదుర్కొంటూ తన భర్త అంబేద్కర్ ఆశయ సాధనకు తన బ్రతుకంతా దారపోసిన వీర నారీ మణి మాత రమాబాయి అని కొని యాడారు. తన పిల్లలు మృతి చెందిన అణగారిన వర్గాల బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించిన మాత రమాబాయి అని తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ పేద నిమ్న వర్గానికి చెందిన రమాబాయి వారి సంక్షేమం, అభివృధి గురించి తపన పడ్డారని, తన భర్త అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత కావడానికి ఆమే చేసిన త్యాగాలు, తన పిల్లలు చని పోయిన తన కార్య దీక్షను విరమించని ధీర వనిత రమాబాయి అని కొనియాడారు. సామాజిక వేత్త మీగడ రామారావు మాట్లాడుతూ మాత రమాబాయి జీవితం మహిళా మణుల కు ఆదర్శం, స్ఫూర్తి దాయకం...తన లక్ష్య సాధన లో అనేక కష్టాలు వచ్చిన భరించి, డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ తద్వారా భారత రాజ్యాంగాన్ని అందించిన వీరనారి మాత రమాబాయి అని కొనియాడారు. కార్యక్రమంలో వీరా నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి షరీఫా బేగం , ఆఫీస్ ఇంచార్జి కృష్ణవేణి , అధికార ప్రతినిధి సరోజని , గౌరవ సలహా దారులు కొత్త పల్లి పుష్ప, శ్రీదేవి,సభ్యులు విజయ, లక్ష్మి, స్వాతి, నాగమణి, శ్రీదేవి, వర లక్ష్మీ, ఉషా, రమ్య, కుమారి, క్రమ శిక్షణ కమిటీ కన్వీనర్ పుల్లూరి నాగయ్య, నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు యలమందల జగదీష్ , ఆటో యూనియన్ అధ్యక్షులు పండు, అంబేద్కర్ సంఘం నాయకులు రాము, బహుజన సంఘం నాయ కులు గాంధీ, నకరికంటి సంజీవరావు, విజయ్, అర్జునరావు, శ్రీనివాస చారి, రామ్మూర్తి, వజినపల్లి రామారావు, అఖిల్, వీరన్న నాయక్ , సురభి నాయక్,వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలి

● హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**హనుమకొండ ఫిబ్రవరి7( సమయం న్యూస్) :** రానున్న వేసవి కాలంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని గ్రామాల్లో వేసవి కాలంలో తాగునీటి సరఫరాకు సంబంధించి మిషన్ భగీరథ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలతో కలెక్టర్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గాయత్రి, ఈఈ రామాంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్‌లతో కలిసి వేసవిలో తాగునీటి సరఫరాకు సంబంధించి రూపొందించాల్సిన యాక్షన్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించారు. గత సంవత్సరంలో తాగునీటి సమస్యలు ఎదురైన గ్రామాలు, వాటికి తీసుకున్న పునరుద్ధరణ చర్యలు, జిల్లాకు అవసరమైన నీటి సామర్థ్యం, నీటి వనరుల స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, తాగునీటి సరఫరాకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర నివేదికను మిషన్ భగీరథ ఈఈలు, జిల్లా పంచాయతీ అధికారి త్వరితగతిన అందజేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలు ప్రతి ఇంటికి తాగునీరు అందుతున్నదా లేదా అన్నది క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్లు, రెండు పడక గదుల ఇళ్లు, వలస కార్మికులు నివసిస్తున్న కాలనీలు సహా అన్ని నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ, పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలని ఎంపీడీవోలు, ఎంపీవోలను ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీలో తాగునీరు, పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. జిల్లాలోని గ్రామపంచాయతీలలో తాగునీటి సరఫరాకు సంబంధించి ఏ చిన్న సమస్య ఉన్నా వెంటనే స్పందించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్డివో మేన శ్రీను, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ డిఈలు, ఏఈలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం పై నిరంతరం నిఘా పెట్టాలి

● జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను



**నారాయణపేట, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** ఈ వీ ఎం గోదాం భద్రత పై నిరంతరం నిఘా పెట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను ఆదేశించారు. ఈవీఎం గోదాం నెలవారీ తనిఖీ లో భాగంగా శనివారం అదనపు కలెక్టర్ శ్రీను జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న ఈ వీఎం గోదాంను పరిశీలించారు. వీవీ ప్యాట్స్, ఈ వీ ఎం ల భద్రత, గోదాం వద్ద ఎంత మంది పోలీసులు విధులు నిర్వహిస్తున్నారనీ, గోదాం చుట్టూ ప్రహరీ, సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారినిలు జయసుధ, రాణి దేవి పాల్గొన్నారు.

# ముమ్మరంగా వాహనాల తనిఖీలు

- మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్
- జిల్లా ఎస్పీ డాక్టర్. వినిత్ (ఐపీఎస్) అదేశాలమేరకు



**మద్దూరు మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్)**
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతలు కట్టుదిట్టంగా అమలు చేయాలనే జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మద్దూర్ మున్సిపాలిటీ పరిధిలో ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా బైక్‌పై అక్రమంగా నగదు తరలిస్తున్న చిన్న పసులాబాద్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ. 1,30,000/- నగదును స్వాధీనం చేసుకుని, ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసి సంబంధిత గ్రీవెన్స్ కమిటీకి అప్పగించడం జరిగిందని మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. అదేవిధంగా వాహనాల తనిఖీల సమయంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 21 వాహనదారులపై కేసులు నమోదు చేసి రూ. 11,500/- జరిమానా విధించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగాలంటే ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. అనుమానాస్పదంగా నగదు, వస్తువులు తరలించరాదని హెచ్చరించారు. అలాగే వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ, హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ నిబంధనలకు అనుగుణంగా ప్రయాణించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు వాహనాల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై స్పష్టం చేశారు.

# కొడంగల్ లో కౌన్సిలర్ అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం

- మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల ప్రచారం



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడంగల్ మున్సిపల్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మరియు కొడంగల్ మున్సిపల్ ఎన్నికల ఇంఛార్జి గట్టు రామచందర్ రావు 2,6,7,8,9,10,11,12 వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయంలోనే మున్సిపాలిటీలు అభివృద్ధి జరిగాయి. కొడంగల్ మున్సిపాలిటీలో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశాం. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల హామీలకు దిక్కులేదు. మున్సిపల్ ఎన్నికల్లో కొత్త హామీలు ఇస్తున్నారు. రెండేళ్లుగా మున్సిపాలిటీల్లో చేసిందేమీ లేదు. కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలి. రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే, మళ్ళీ మున్సిపాలిటీలు డెవలప్మెంట్ చేసుకుందాం. కావున కొడంగల్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నాను.

# విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి
# కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో చేరండి

**డిగ్రీకలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్. బి.శ్రీనివాస్ రెడ్డి**



**కొడంగల్ మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** కొడంగల్ ప్రభుత్వ డీగ్రీ కళాశాల 2008 సంవత్సరంలో ప్రారంభించబడి అంచెలంచెలుగా ఎదుగుతూ న్యాక్ గుర్తింపు మరియు ఐ. ఎస్. ఓ ధ్రువీకరణ కలిగి గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఉన్నత విద్యా అవసరాల్ని తీరుస్తూ వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతోందని ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అంతేగాకుండా న్యాక్ గ్రేడింగ్, విద్యార్థుల ఫలితాలు, పి.జి ప్రవేశాలు, ఉద్యోగ సన్నద్ధత, వివిధ ఉద్యోగాల్లో విద్యార్థుల చేరిక, జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల భాగస్వామ్యం వంటి అంశాల్లో వికారాబాద్ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. విద్య యొక్క పరమార్థం పుస్తక జ్ఞానం మాత్రమే కాదని, విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడి వెలుగులోకి తీసుకు రావడమే విద్య యొక్క లక్ష్యంగా ఉండాలన్నారు. తమ కళాశాల యొక్క లక్ష్యం మరియు ఉద్దేశ్యం ఇదేనన్నారు. అధునాతన డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, ఆట స్థలం, పి. హెచ్. డి, నెట్, స్లెట్, సెట్ వంటి అర్హతలు గల మరియు అనుభవజ్ఞులైన భోధన సిబ్బంది, జిజ్ఞాస, క్షేత్ర పర్యటనల వంటి సహపాఠ్య కార్యక్రమాలు, ఎన్. ఎస్. ఎస్, క్రీడలు వంటి పాఠ్య ప్రణాళికేతర కార్యక్రమాలు, బస్ పాస్, స్కాలర్ షిప్ వంటి సదుపాయాలు, గోల్డ్ మెడల్స్ మరియు క్యాష్ అవార్డ్స్ వంటి ప్రోత్సాహకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ప్లేసెమెంట్ డ్రైవ్స్, తమ కళాశాల ప్రత్యేకతలన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి దోస్త్ ద్వారా తమ కళాశాలలో ప్రవేశాలు పొందవచ్చు అన్నారు. బి. ఎ, బి. కామ్ కంప్యూటర్స్, బి. ఎస్సీ లైఫ్ సైన్సెస్, బి. ఎస్సీ ఫిజికల్ సైన్సెస్ మరియు బి. ఎస్సీ హెల్త్ కేర్ కోర్సుల్ని 2026-27 విద్యా సంవత్సరంలో అందిస్తున్నామన్నారు. తమ కళాశాల కోడ్ 3016 అని, దోస్త్ దరఖాస్తులో తమ కళాశాలకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి ప్రవేశం పొందవచ్చునన్నారు. ఇతర వివరాలను కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డా. వి. శ్రీధర్ కుమార్ ను 80083 91979 నంబరు ద్వారా సంప్రదించి తెలుసు కోవచ్చు అన్నారు.



# 27వ వార్డు అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి శనివారం తాండూరు మున్సిపల్ పరిధిలోని 27వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బొప్పి సుకన్య మద్దతుగా ఇంటింటా ప్రచారం చేపట్టారు. వార్డులోని పలువురు ప్రముఖులు, స్థానిక నాయకులు, ప్రభావవంతమైన కుటుంబాలను కలుసుకొని ఓ అవకాశం ఇవ్వాలని కోరారు.



**సూర్యాపేట:ఫిబ్రవరి7( సమయం న్యూస్) :** కోర్టుకు వివిద కేసుల కోసం హజరయ్యే కక్షిదారులతో పాటు న్యాయవాదుల కొరకు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రం మరియు డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు సూర్యాపేట జిల్లా పోర్ట్ పోలియో జడ్జి జస్టిస్ టి. మాధవి దేవి తెలిపారు. శనివారం కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రథమ చికిత్స కేంద్రం మరియు మెడికల్ డిస్పెన్సరీని జస్టిస్ టి. మాధవి దేవి వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ టి. మాధవి దేవి మాట్లాడుతూ జిల్లా కోర్టులో వివిద కేసులలో హాజరయ్యే కక్షిదారుల తోపాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది కొరకు కోర్టు ప్రాంగణంలో ప్రథమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కేంద్రంలో ఒక డ్యూటీ డాక్టర్, ఒక స్టాఫ్ నర్స్ అందుబాటులో ఉంటారని, అత్యవసర చికిత్సతో పాటు దీనిలో 105 రకాల రక్త పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి శనివారం ఫిజియోథెరపీ డాక్టర్ కూడా అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి పర్వీన్ కౌసల్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గోపు రజిత, మొదటి జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అపూర్వ రవళి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మంచాల మమతా, కోదాడ, తుంగతుర్తి, హుజూర్ నగర్ న్యాయమూర్తిలతో బార్ అసోసియేషన్ అద్యక్షుడు కొంపల్లి లింగయ్య, ప్రధాన కార్యదర్శి సుంకరబోయిన రాజు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బీహార్ యువకుకు.

**హైదరాబాద్ ఫిబ్రవరి7( సమయ్దం న్యూస్) :** బీహార్ రాష్ట్రానికి చెందిన యువకులు నేడు తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ శాసన సభ మరియు శాసన మండలి సమావేశ మందిరాలను వారు సందర్శించడం జరిగింది . అనంతరం తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గారితో గ్రూప్ ఫోటో దిగారు. ఈ నెల 3 తేదీ నుండి 7 తేదీ వరకు మేర యువ భారత్ ,రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో "ఇంటర్ స్టేట్ యూత్ ఎక్స్చేంజ్ " ప్రోగ్రాం జరిగింది. తదనంతరం వారు తెలంగాణ లేజిస్లేచర్ సందర్శనకు వచ్చారు. బీహార్ యువతతో మాట - ముచ్చట సందర్భంగా తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ " యువతనే దేశానికి వెన్నెముక అన్నారు. యువత తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తే , దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. చేడు మార్గం లో యువత నడవకుండా , చేడు అలవాట్లకు దూరంగా ఉండలన్నారు. దేశ సేవయే యువత యొక్క నిజమైన కర్తవ్యం అని మనస్ఫూర్తిగా నమ్ముతున్నట్లు ఆయన తెలిపారు . మరింత బలమైన, ఐక్యమైన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం కోసం మనమందరం కృషి చేయాలని ఆయన చెప్పారు. ప్రపంచంలో ఏ దేశానికి లేని యువ సంపద మన భారతదేశానికీ ఉందని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహా చార్యులు , శాసన మండలి ఉద్యోగులు , తదితరులు పాల్గొన్నారు .

## FSLలో అగ్నిప్రమాదం - యాదృచ్ఛికమా? లేక పక్కా స్కెచ్చా?

**'ఓటుకు నోటు' ఫైళ్లు బూడిదయ్యాయా... లేక కావాలనే కీలక కేసుల ఫైళ్లు బుగ్గి చేశారా?**

1. పక్కా ప్లాన్ అనే అనుమానం:

2హైదరాబాద్ ఫిబ్రవరి7( సమయం న్యూస్).

"ఓటుకు నోటు కేసు వంటి అత్యంత కీలకమైన ఫైల్స్ ఉన్న సెక్షన్‌లోనే షార్ట్ సర్క్యూట్ జరగడం కేవలం యాదృచ్ఛికం అంటే ఎవరూ నమ్మరు. ఇది సాంకేతిక లోపం కాదు, సాక్ష్యాలను తుడిచిపెట్టే పక్కా ప్లాన్ అని స్పష్టంగా అర్థమవుతోంది. మంటలు అంటుకున్నది ఫైళ్లకు కాదు... ఈ రాష్ట్ర ప్రజాస్వామ్య విలువలకి! దీని వెనుక ఉన్న అసలు కుట్రదారులు ఎవరో తేలాలంటే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాల్సిందే."

2. డిజిటల్ సాక్ష్యాల మాయం:

"కంప్యూటర్లు కాలిపోయాయా లేక కుంభకోణాల సాక్ష్యాలను బూడిద చేశారా? అధునాతన సాంకేతికత ఉన్న ఈ రోజుల్లో, డేటా బ్యాకప్ లేకుండా సాక్ష్యాలు తగలబడిపోయాయి అని చెప్పడం ప్రజలను మోసం చేయడమే. ఇది నేరస్థులను రక్షించే వ్యవస్థీకృత కుట్ర (రాతీస్త్రుఖఅఐఓవఎ జశీఅంజూఅత్తుఎఎ) అని ఖచ్చితంగా అనుకోవాల్సి వస్తుంది! ఈ ఫైళ్ల దహనం వెనుక ఉన్న మాస్టర్ మైండ్స్ బయటకు రావాలి."

3. ప్రభుత్వ బాధ్యతపై నిలదీత:

"రాష్ట్రంలో అత్యంత భద్రత ఉండాల్సిన ఫోరెన్సిక్ ల్యాబ్‌కే రక్షణ లేకపోతే, ఇక సామాన్యుడికి న్యాయం ఎక్కడ దొరుకుతుంది? నలుగురు ఉద్యోగులు ప్రాణాలతో బయటపడటం సంతోషమే, కానీ వేల కేసుల భవితవ్యం, అసలు నిజాలు మాత్రం లోపలే సమాధి అయిపోయాయా? ఈ ప్రమాదంపై తక్షణమే నిష్పక్షపాత విచారణ జరపకపోతే... ఈ నేరంలో ప్రభుత్వ భాగస్వామ్యం కూడా ఉంది అని అనుకోవాల్సి వస్తుంది!"

ప్రధాన డిమాండ్లు: న్యాయ విచారణ: వెంటనే సిట్టింగ్ జడ్జితో ఎంక్వైరీ వేయాలి.

డేటా బహిర్గతం: క్లౌడ్ బ్యాకప్ నుండి డేటాను రికవర్ చేసి, ఏయే ఫైల్స్ సేఫ్ గా ఉన్నాయో శ్వేతపత్రం విడుదల చేయాలి.

అధికారుల సస్పెన్షన్: భద్రతా వైఫల్యానికి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

## ఒకప్పుడు కరువుతో,ఉపాధి లేక తెలంగాణ నుంచి వలస వెళ్లిన ప్రజలు...

- ఈరోజు దేశం నలుమూలల నుంచి వలసలను ఆదుకుంటున్న తెలంగాణ.

**హైదరాబాద్ ఫిబ్రవరి7( సమయం న్యూస్) :** ఈ మార్పు యాదృచ్ఛికం కాదు-ఇది కేసీఆర్ గారి వ్యవసాయ విప్లవం. నీళ్లు లేక పొలాలు ఎండిపోయిన రోజుల్లోవ్యవసాయం అంటే నష్టం అనే భావన ఉండేది. కానీ కేసీఆర్ గారు నీళ్లే జీవనాడి అని గుర్తించి కాళేశ్వరం వంటి చారిత్రక ప్రాజెక్టులతో రైతు పొలానికి శాశ్వత భరోసా ఇచ్చారు. నీళ్లు వచ్చాయి...పంట వచ్చింది. ఒక పంట కాదు--రెండు,మూడు పంటలు. సాగు విస్తరించింది... భూమి పని కోరింది. పంట పెరిగితే పని వచ్చింది. పని పెరిగితే వ్యవసాయ కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి లభించింది. అందుకే ఈరోజు తెలంగాణబిహార్, ఒడిశా, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి వచ్చే వలస కార్మికులకు ఉపాధి కల్పించే దేశంలోని ప్రధాన వ్యవసాయ కేంద్రంగా మారింది. రైతుబంధు ద్వారారైతుకు ముందే పెట్టుబడి ఇచ్చిన నాయకుడు కేసీఆర్. అదే పెట్టుబడి సాగును పెంచింది. సాగు పెరిగితే రైతు నిలబడ్డాడు...రైతు నిలబడితే కార్మికుడు బతికాడు. గ్రామ ఆర్థిక వ్యవస్థ బలపడింది. రైతుకు భరోసా ఇచ్చిన నాయకుడే, కార్మికుడికి ఉపాధి ఇచ్చిన నాయకుడుఅతనే కేసీఆర్. ఇది పార్టీ మాట కాదు. ఇది పత్రికలు రాస్తున్న నిజం. పొలాల్లో పండుతున్న పంటలు సాక్ష్యం. పనిలో ఉన్న వలస కార్మికులే సాక్ష్యం. వ్యవసాయం నిలబడితేనే గ్రామం నిలబడుతుందని, గ్రామం నిలబడితేనే రాష్ట్రం నిలబడుతుందనికేసీఆర్ గారు మాటలతో కాదుభూమి మీద ఫలితాలతో నిరూపించారు.

## శ్రీ పోలేపల్లి ఎల్లమ్మ దేవత దేవస్థానము బ్రహ్మోత్సవాలు (మహా జాతర)-2026



**దూద్యల్ మండలం, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** పోలేపల్లి గ్రామములో శ్రీ పోలేపల్లి ఎల్లమ్మ జాతర ప్రారంభం:తేదీలుతేదీ:12/02/2026 గురువారం రోజు రాత్రి 9:00 గంటలకు గ్రామంలో నుండి దేవస్థానం వరకు అమ్మవారి పల్లకి సేవ తేదీ:13/02/2026 శుక్రవారం రోజు సాయంత్రం 4:00 గంటలకు సిడే లాగుటతేదీ:14/02/2026 శనివారం రోజు సాయంత్రం 4:00గంటలకు రథోత్సవం (తేరులాగుట)తేదీ:15/02/2026 మరియు తేదీ: 16/02/2026 ఆది,సోమ రెండు రోజులు అమ్మవారికి ప్రత్యేక పూజలు మరియు తేదీ:16/02/2026 సోమవారం రోజు రాత్రి 8:00గంటలకు దేవస్థానం నుండి గ్రామంలోకి అమ్మవారి పల్లకి సేవ సదా మీ సేవలో కమిటీ సభ్యులు మేనేజర్,పూజారులు సిబ్బంది

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్ ఫిబ్రవరి7( సమయం న్యూస్) .:** సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి 02-02-2026 న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ (ఐ&పీఆర్) విభాగం వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. 2026--28 సంవత్సరాలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం సమాచార మరియు పౌర సంబంధాల శాఖ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు 28-02-2026 న ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలియజేసింది. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు పంపే జర్నలిస్టుల పేర్ల జాబితాను సమాచార మరియు ప్రజా సంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సంబంధిత జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారుల (ఐ&పీఆర్వోలు)కు పేర్ల జాబితాను పంపవచ్చు. మీడియా యాజమాన్యాలు సూచించిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైటUhttps://ipr.telangana.gov.in/under.html ను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. రాష్ట్ర స్థాయి ,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 09-02-2026 నుండి ప్రారంభమవుతుంది.

## ఈ నెల 11న పరకాల మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో సెలవు

**హనుమకొండ ఫిబ్రవరి7( సమయం న్యూస్) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుటకు గాను ఈనెల 11వ తేదీన జరగనున్న పోలింగ్ రోజున స్థానిక సెలవు గా ప్రకటిస్తూ హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం కలెక్టర్ కు కల్పించబడిన అధికారాల మేరకు జిల్లాలోని పరకాల మ్యూనిసిపాలిటిలో పోలింగ్ జరిగే ఈ నెల 11వ తేదీన ప్రభుత్వ, సంస్థల ఉద్యోగులకు, సాధారణ సెలవు, ఎన్నికల ప్రాంతంలో ఉన్న షాపులు సంస్థలు ఫ్యాక్టరీల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఉపయోగించే ప్రభుత్వ భవనాలు విద్యాసంస్థల భవనాలకు ఈనెల 10వ తేదీన (మంగళవారం) పోలింగ్ కు ముందు రోజు, 11వ తేదీన (బుధవారం) పోలింగ్ రోజు, 13వ తేదీ (శుక్రవారం ) ఓట్ల లెక్కింపు తేదీల్లోసెలవును ప్రకటించినట్లు పేర్కొన్నారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కావున ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను సందర్శించిన జనరల్ అబ్జర్వర్ రవి నాయక్ (ఐఏఎస్)



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూరు లోని డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను శనివారం పిఓ,ఏపీలో ల శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన జనరల్ అబ్జర్వర్ రవి నాయక్ (ఐఏఎస్)-రూరాదీ సుదీర్,సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ తో పాటు మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

## మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నేడు తాండూరు కు రానున్న కేటీఆర్




**తాండూరు, మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వికారాబాద్ జిల్లా తాండూరుకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట తారక రామారావు(రామన్న) రాక కోసం పార్టీ తరుపున పక్కా ఏర్పాట్లు చేస్తున్నారు. తాండూరు మాజీ ఎమ్మెల్యే

**పైలెట్ రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ రోడ్ షో**

ఈ మేరకు పైలెట్ రోహిత్ రెడ్డి స్వయంగా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. పార్టీ నేతలు పంజుగుల విఠల్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ శ్రీశైల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింలు, డా.సంపత్ కుమార్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రత్యేక హెలికాప్టర్‌లో కేటీఆర్ తాండూరుకు వస్తున్నారు. ఇందుకోసం తాండూరులో హెలీప్యాడ్ స్థలాన్ని రోహిత్ రెడ్డి పరిశీలించారు.

## ఇంటింటి ప్రచారంలో మనోహరన్న



**తాండూరు మున్సిపల్, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** తాండూర్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా వార్డు నెంబర్ 28,7లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మేడి విజయ్ భాస్కర్ మరియు బాతుల నాగరాజ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం లో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ... అధికార పార్టీకి ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

# జనహిత సేవా ట్రస్ట్ ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**రామంతాపూర్, ఫిబ్రవరి 7 :** జనహిత సేవా ట్రస్ట్, కిమ్స్ ఫౌండేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్.ఎస్.ఎస్ స్థాపించి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా సత్యనారాయణ శాఖా స్వయం సేవకుల ఆధ్వర్యంలో ఇందిరానగర్ లోని శ్రీ సత్యనా రాయణ స్వామి ఆలయంలో జరిగిన శిబిరంలో కిమ్స్ ఆస్పత్రి డాక్టర్ లు 300 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలను అందజేశారు. దంత, కంటి పరీక్షలను కూడా నిర్వహించారు. ఎం.శ్రీనివాస్ ఫిజియో థెరపీ ద్వారా ఒంటి నొప్పులకు ఉపశమనం కలిగించే ఎక్సర్సైజ్ లను చూపించారు. జనహిత సేవా ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నరసింహమూర్తి, రామేశ్వర్, భారత్ వికాస్ పరిషత్ దక్షిణ భారత ప్రధాన కార్యదర్శి పురుషోత్తం శాస్త్రి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివరామకృష్ణ,కిమ్స్ ఫౌండేషన్ కో




ఆర్డినేటర్ జే.విక్రమ్, జనహిత సేవా ట్రస్ట్ క్యాంప్ కో ఆర్డినేటర్ బి నర్సింగ్ రావు పాల్గొన్నారు.

# ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం

- పదవ తరగతి ఫలితాల్లో జిల్లా ర్యాంకు పెంచేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.



**నారాయణపేట, ఫిబ్రవరి,07(సమయం న్యూస్) :** ఎఫ్ ఎల్ ఎన్ అమలులో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని, ఈ సారి పదో తరగతి ఫలితాల్లో గతేడాది కంటే జిల్లా మెరుగైన ర్యాంకు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న వివిధ ముఖ్యమైన విద్యా కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ శనివారం సాయంత్రం తన ఛాంబర్ లో సుదీర్ఘంగా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యా ప్రమాణాల మెరుగుదల, మౌలిక వసతుల అభివృద్ధి, అలాగే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల సమర్థవం తమైన అమలుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సమీక్షలో భాగంగా పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న ప్రాక్టీస్ పరీక్షల వివరాలు, విద్యార్థుల హాజరు, ఫలితాల స్థాయి, బలహీనంగా ఉన్న అంశాలు మరియు వాటిని అధిగమించేందుకు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. పదవ తరగతి ఫలితాల్లో జిల్లా రాష్ట్ర స్థాయిలో మెరిసేలా సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం పాఠశాల వారీగా, ఇంటర్వెన్షన్ వారీగా ఎలా జరుగుతున్నదీ, ఇంకా పూర్తికాని పనులు, వాటి గడువులు తదితర అంశాలను సమీక్షించారు. నిధుల వినియోగంలో పారదర్శకత, వేగం ఉండాలని సూచించారు. ఎఫ్ ఎల్ ఎస్ మరియు ఎఫ్ ఎల్ ఎన్ సర్వేల అమలుపై ప్రత్యేకంగా సమీక్షిస్తూ, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థుల అభ్యాస స్థాయిని నిరంతరం గమనిస్తూ, అవసరమైన అకడమిక్ ఇంటర్వెన్షన్లు చేపట్టాలని సూచించారు. ఉపాధ్యాయుల సన్నద్ధతే ఎఫ్ ఎల్ ఎన్ విజయానికి ప్రధాన బలమని పేర్కొన్నారు చదువుల పండుగ కార్యక్రమంలో భాగంగా అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల పురోగతిని పరిశీలిస్తూ, ముఖ్యంగా వంద రోజుల పఠనోత్సవం ద్వారా విద్యార్థుల్లో పఠన సామర్థ్యం, భాషాపరమైన నైపుణ్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమాలు నిర్దేశిత విధంగా అమలు కావాలని సూచించారు. అలాగే కేజీబీవీలు మరియు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు, తరగతి గదులు, ఇతర సివిల్ వర్క్స్ పనుల ప్రగతిని సమీక్షిస్తూ, విద్యార్థులకు అనుకూలమైన శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ప్రస్తావించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరల్ అధికారులు రాజేంద్ర కుమార్, నాగార్జున రెడ్డి, సంగీత, శ్రీనివాస్ ,మధ్యాహ్న భోజన పథకం కోఆర్డినేటర్ యాదయ్య పాల్గొన్నారు.

# అత్యంత నిరుపేద కుటుంబాల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

- సమవేషి అజీవిక యోజన పథకానికి నార్నూర్ మండలం ఎంపిక
- జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**అదిలాబాద్ ఫిబ్రవరి7( సమయం న్యూస్). :** గ్రామీణ ప్రాంతాల్లోని అత్యంత నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం నూతనంగా సమవేషి అజీవిక యోజన పథకాన్ని ప్రవేశపెట్టనుందని సెర్ప్ సీఈఓ డి. దివ్య తెలిపారు. ఈ పథకం అమలుకు ఎంపికైన ఆదిలాబాద్, మహబూబాబాద్, జోగులాంబ గద్వాల్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ మాట్లాడుతూ, తెలంగాణ ఇన్‌క్లూజివ్ లైవ్లీహుడ్ ప్రోగ్రామ్ సేవలను మరింత విస్తృతం చేస్తూ అత్యంత వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, పీవీటీజీ ఇతర అణగారిన వర్గాల కోసం ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. 36 నెలల కాలపరిమితితో అమలయ్యే ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపికైన కుటుంబాలకు కన్సంప్షన్ సపోర్ట్ గ్రాంట్ ఉత్పాదక ఆస్తుల పంపిణీ, జీవనోపాధి శిక్షణ, ఆర్థిక అక్షరాస్యత, సామాజిక సాధికారతపై ప్రత్యేక శిక్షణ అందించనున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఐసీడీఎస్, ఎన్‌హెచ్‌ఎమ్, పోషణ్ అభియాన్ వంటి ప్రభుత్వ పథకాలతో సమన్వయం చేసుకుంటూ నిరుపేద మహిళలు, పిల్లల ఆరోగ్యం, పౌష్టికాహార మెరుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా నిర్దేశిత మండలాల్లో అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారిని దశలవారీగా పేదరికం నుండి బయటకు తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో ఈ పథకం అమలుకు నార్నూర్ మండలాన్ని ఎంపిక చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గాదిగూడ మండలాన్ని కూడా ఈ పథకం అమలుకు ప్రతిపాదించాలని సెర్ప్ సీఈఓను కోరినట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకై పకడ్బందీ ఏర్పాట్లు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**హన్మకొండ ఫిబ్రవరి 7( సమయం న్యూస్).:** పగడ్బందీ ఏర్పాట్ల నడుమ మున్సిపల్ ఎన్నికలు విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ 11వ తేదీన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని జనగామ, ఘన్పూర్, వర్ధన్నపేట, పరకాల, నర్సంపేట మున్సిపాలిటీల కు జరిగే ఎన్నికల సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం కమిషనరేట్ కార్యాలయములో అధికారులతో సమావేశనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ముందుగా ఎన్నికల సజావుగా నిర్వహించేందుకు చేపట్టిన చర్యలపై సంబందిత పోలీస్ అధికారుల వివరణ నిచ్చారు. ఈ సమావేశం లో ఎన్నికల ముందు, ఎన్నికల రోజు, కౌంటింగ్ రోజున చేపట్టిన పోలీస్ బందోబస్తు వివరాలను కూడా పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను అక్రమ మద్యం మద్యం కట్టడి చేయడంతో పాటు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అందించే తాయిలాలపై పోలీస్ అధికారులు నిఘా పెట్టాలని, ఎవరైనా, ఎక్కడైనా ఓటర్లను భయభ్రాంతులకు గురి చేసే విధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వుండాలని. బ్యాలెట్ పత్రాల పంపిణీ, ఎన్నికల రోజున, చివరగా కౌంటింగ్ రోజున పెద్ద సంఖ్యలో బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత ఉన్నతాధికారులు ఎన్నికల నిర్వహణపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని. ఎన్నికల వేళ ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించే విధంగా పోలీస్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని సీపీ తెలిపారు. ఈ సమావేశం డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్రనాయక్, కవిత, ఏ.ఎస్పీలు శుభం, చేతన్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా తో పాటు ఏసీపీలు, ఇన్స్ స్పెక్టర్లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# అమెరికాపై భారత్ గెలుపు

## 29 పరుగుల తేడాతో టీమిండియా విక్టరీ.!

**ఇండియా : 169/9, అమెరికా : 132/8.**




టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్, అమెరికా జట్ల మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచింది. పటిష్టమైన భారత జట్టును అమెరికా బౌలర్లు, బ్యాటర్లు ఒకానొక దశలో భయపెట్టినప్పటికీ, సమష్టి కృషితో రోహిత్ సేన విజయం సాధించి పాయింట్ల పట్టికలో తమ స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. 29 పరుగుల తేడాతో గెలిచిన భారత్, తదుపరి రౌండ్ దిశగా కీలక అడుగు వేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టుకు ఆరంభంలోనే గట్టి షాక్‌లు తగిలాయి. అమెరికా బౌలర్లు కట్టుదిట్టమైన బంతులతో భారత టాప్ ఆర్డర్‌ను కట్టడి చేశారు. ఓపెనర్లు స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో భారత్ కష్టాల్లో పడింది. అయితే, ఈ క్లిష్ట సమయంలో మిడిలార్డర్ బ్యాటర్లు బాధ్యతాయుతంగా ఆడి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి భారత్ 161 పరుగులు చేసింది. అమెరికా బౌలర్లలో భారత సంతతి ఆటగాళ్లు అద్భుతమైన స్పెల్స్‌తో ఆకట్టుకోవడం విశేషం. 162 పరుగుల లక్ష్య ఛేదనలో అమెరికా జట్టు ఏమాత్రం తలవంచకుండా పోరాడింది. భారత స్టార్ బౌలర్ల ధాటికి వికెట్లు కోల్పోయినప్పటికీ, రన్ రేట్‌ను కాపాడుకుంటూ విజయంపై ఆశలు రేకెత్తించింది. ముఖ్యంగా మిడిలార్డర్‌లో అమెరికా బ్యాటర్లు సిక్సర్లు, ఫోర్లతో భారత ఫీల్డర్లకు పని చెప్పారు. అయితే, మ్యాచ్ కీలక దశకు చేరుకున్న సమయంలో భారత సీనియర్ బౌలర్లు తమ అనుభవాన్ని ఉపయోగించి వికెట్లు పడగొట్టారు. డెత్ ఓవర్లలో కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో అమెరికా లక్ష్యానికి 29 పరుగుల దూరంలోనే నిలిచిపోయింది. ఈ మ్యాచ్‌లో భారత ఫీల్డింగ్ ప్రమాణాలు కూడా గెలుపులో కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా బౌండరీ లైన్ వద్ద పట్టిన క్యాచ్‌లు మ్యాచ్ గమనాన్ని మార్చేశాయి. అమెరికా జట్టు ఈ మెగా టోర్నీలో తమ పోరాట పటిమతో ప్రపంచ క్రికెట్ దృష్టిని ఆకర్షించింది. భారత్ గెలిచినప్పటికీ, పసికూనల నుండి ఎదురైన ఈ స్థాయి పోటీ టీమిండియా మేనేజ్‌మెంట్‌కు రాబోయే పెద్ద మ్యాచ్‌ల కోసం కొన్ని హెచ్చరికలను పంపింది.

# పాక్ జట్టుపై దారుణంగా ట్రోలింగ్



ప్రపంచంలోని 14వ ర్యాంక్ జట్టు నెదర్లాండ్స్ మాజీ ఛాంపియన్ పాకిస్తాన్‌ను దాదాపు ఓడించినంత పని చేసింది. 2026 ౹20 ప్రపంచ కప్ మ్యాచ్‌లో పాకిస్తాన్ చివరి ఓవర్లలో అతికష్టమ్మీద నెగ్గింది. ఫహీమ్ అష్రఫ్ 19వ ఓవర్లో 24 పరుగులు సాధించడంతో పాక్ పరువు నిలిచింది. పాకిస్తాన్ జట్టు పొట్టి ప్రపంచ కప్ తొలి మ్యాచులో ర్యాంకింగ్‌లో చాలా కింద ఉన్న నెదర్లాండ్స్‌తో అతికష్టం మీద నెగ్గడంపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ జరుగుతోంది. బాబర్ ఆజం ఫ్లాప్ షో, పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా కూడా రాణించలేదు. ఫహీమ్ అష్రఫ్ చివర్లో రాణించకపోతే అంతర్జాతీయ వేదిక మీద ఎక్స్‌ట్రాలు చేసిన పాక్ పరువు పోయేదే. అష్రఫ్ చివరి ఓవర్లలో 11 బంతుల్లో 29 పరుగులు చేయడంతో నెదర్లాండ్స్ మీద పాక్ విజయం సాధించింది. ఒక సోషల్ మీడియా యూజర్ ఇలా పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ క్రికెట్ జట్టు ఎందుకు టీమ్ ఇండియాతో ఆడదో ఇప్పుడు అర్థమైంది. నెదర్లాండ్స్‌తో ఇలా ఉంటే, భారత్‌తో ఆడితే ఏమవుతుందో అని... పాకిస్తాన్ జట్టును చిన్న జట్టు దాదాపు బట్టలూడదీసినంత పని చేసిందన్నాడు. పాక్ తాజా ప్రదర్శన ఈ ౹20 ప్రపంచ కప్ నెగ్గడం పాకిస్తాన్ కు అంత తేలిక కాదని స్పష్టం చేసింది. మహ్మద్ కైఫ్ కామెంటరీ సమయంలో పాకిస్తాన్‌ను ట్రోల్ చేశారని ఒక భారత అభిమాని పేర్కొన్నాడు.హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ జట్టు నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించింది. ఫహీమ్ అష్రఫ్ రాణించి తృటిలో ఓటమిని తప్పించాడు. లేకుంటే పాకిస్తాన్ ౹20 ప్రపంచ కప్‌లో భారీ ఓటమిని చవిచూసేది. కొలంబోలో జరిగిన మ్యాచ్‌లో, ముందుగా బ్యాటింగ్‌కు దిగిన నెదర్లాండ్స్ 147 పరుగులకే ఆలౌట్ అయింది. పాక్ ఛేజింగ్ అంత తేలిక కాలేదు. చివరి ఓవర్‌లో 3 వికెట్లు తేడాతో మ్యాచ్‌ను గెలుచుకుంది.నెదర్లాండ్స్ కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్, బాస్ డి లీడే 37 పరుగులు, 30 పరుగులు చేశారు. మైఖేల్ లెవిట్ 24, కాలిన్ అకెర్మాన్ 20 పరుగులు చేశారు. పాకిస్తాన్‌కు 148 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. స్వల్ప టార్గెట్ ఛేదించడంలో పాకిస్తాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 47 పరుగులు చేశాడు. సామ్ అయూబ్ 13 పరుగులు, కెప్టెన్ సల్మాన్ అఘా 12, బాబర్ అజామ్ 15 పరుగులకే ఔటయ్యారు.ఒక ??దశలో పాకిస్తాన్ 2 వికెట్లకు 98 పరుగులు చేసి 58 బంతుల్లో 50 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. కానీ ఆ తర్వాత, వికెట్ల పతనం ప్రారంభమైంది, ముఖ్యంగా పాల్ వాన్ మీకెరెన్ పాకిస్తాన్ బ్యాటర్లను దెబ్బతీశాడు. పాక్ 100 పరుగులు చేసేలోపే జట్టులో సగం మంది పెవిలియన్‌కు చేరారు. స్కోరు 114 పరుగులకు చేరుకునేలోగా ఆల్ రౌండర్లు, మహ్మద్ నవాజ్, షాదాబ్ ఖాన్ తమ వికెట్లను కోల్పోయారు. 114 పరుగులకే పాకిస్తాన్ 7 వికెట్లు కోల్పోయి ఓటమి అంచుకు చేరింది. ఫహీం అష్రఫ్ చివర్లో 11 బంతుల్లో 29 పరుగులతో రాణించడంతో పాకిస్తాన్ పెద్ద ఓటమిని తప్పించుకుంది.

# భారత్‌తో మ్యాచ్‌కు పీసీబీ గ్రీన్ సిగ్నల్?



టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన మజా ఇచ్చే భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌పై నీలినీడలు తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఇన్నాళ్లూ భారత్‌తో ఆడేది లేదు అంటూ భీష్మించుకు కూర్చున్న పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ఎట్టకేలకు మెత్తబడింది. ఫిబ్రవరి 15న కొలంబో వేదికగా జరగాల్సిన ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌పై తమ పంతాన్ని వీడి, యూ-టర్న్ తీసుకునే దిశగా అడుగులు వేస్తోంది. శ్రీలంక క్రికెట్ బోర్డు విజ్ఞప్తి మేరకు, భారత్‌తో తలపడే అంశంపై తమ ప్రభుత్వంతో మాట్లాడతామని పీసీబీ ప్రకటించింది. పాకిస్తాన్ జట్టు ప్రస్తుతం తన గ్రూప్ మ్యాచ్‌లను కొలంబో, పల్లెకెలె వేదికగా ఆడుతోంది. అయితే భారత దేశంతో క్రికెట్ ఆడేందుకు పాక్ ప్రభుత్వం మొదట నిరాకరించింది. దీనివల్ల ఫిబ్రవరి 15న జరగాల్సిన అతిపెద్ద మ్యాచ్ క్యాన్సల్ అయ్యే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో శ్రీలంక క్రికెట్ బోర్డు అధ్యక్షుడు శమ్మి సిల్వా నేరుగా పీసీబీ చీఫ్ మోహ్సిన్ నఖ్వీకి ఈమెయిల్ పంపారు. భారత్-పాక్ మ్యాచ్ జరగకపోతే శ్రీలంక క్రికెట్‌కు భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని, టికెట్ల ఆదాయం దెబ్బతింటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శ్రీలంకకు ప్రస్తుతం ఆర్థికంగా పాక్ మద్దతు అవసరమని బతిమిలాడటంతో పాక్ బోర్డు దిగివచ్చింది.భారత్-పాకిస్తాన్ మ్యాచ్ అంటేనే ఐసీసీకి, బ్రాడ్‌కాస్టర్లకు కాసుల వర్షం. ఈ మ్యాచ్ రద్దయితే కోట్లాది రూపాయల రెవెన్యూ నష్టం జరుగుతుంది. శ్రీలంక క్రికెట్ బోర్డు చేసిన విజ్ఞప్తిని కాదనలేక, పీసీబీ చీఫ్ ఈ విషయాన్ని తమ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. పాకిస్తాన్ ప్రభుత్వం ఇప్పటికే తమ జట్టును టోర్నీ కోసం శ్రీలంక పంపినప్పటికీ, కేవలం భారత్‌తో ఆడేందుకు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడు శ్రీలంక బోర్డు విన్నపంతో పాక్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సమాచారం.మరోవైపు, టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్తాన్ తన ప్రస్థానాన్ని ఘనంగా ప్రారంభించింది. శనివారం జరిగిన ఉత్కంఠభరిత పోరులో నెదర్లాండ్స్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించి బోణీ కొట్టింది. 148 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడంలో పాక్ బ్యాటర్లు తడబడినా, చివరికి విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు భారత్‌తో మ్యాచ్‌కు కూడా పీసీబీ మొగ్గు చూపితే, ఫిబ్రవరి 15న కొలంబో స్టేడియం అభిమానుల కేరింతలతో హోరెత్తడం ఖాయం.



## అండర్-19 వరల్డ్ కప్ హీరో

# వైభవ్‌కు షాక్!

## ఇకపై ఆడేందుకు నో ఛాన్స్!

వైభవ్ సూర్యవంశీ.. రాబోయే మరికొన్ని ఏళ్లు ప్రపంచవ్యాప్తంగా బాగా వినిపించే పేరు. ఇందులో ఎటువంటి సందేహం లేదు. దీనికి కారణం కేవలం అతడి ఆట తీరు. అండర్-19 ప్రపంచ కప్ 2026లో అద్భుత ప్రదర్శనతో వైభవ్ సూర్యవంశీ మరోసారి ప్రపంచానికి తన సత్తా ఏంటో రుచి చూపించాడు. కేవలం 14 ఏళ్ల వయస్సులోనే ఇంగ్లాండ్ తో జరిగిన ఫైనల్ లో 80 బంతుల్లో 175 పరుగులు చేసి భారత్‌ను ఆరోసారి అండర్-19 ప్రపంచ ఛాంపియన్‌గా నిలిపి అనేక అరుదైన రికార్డులను సృష్టించాడు. ఫైనల్‌లో సెంచరీ చేసిన మూడవ భారతీయ ఆటగాడిగా నిలిచిన వైభవ్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డులను ఒకేసారి అందుకున్న తొలి ఆటగాడిగా చరిత్రలో నిలిచాడు. అయితే ఇప్పుడు ఆశ్చర్యకరంగా.. అతనికి ఇంకా వయస్సు ఉన్న.. ఇకపై అండర్-19 ప్రపంచ కప్‌లో కనిపించడు. దీనికి కారణం.. మార్చి 27, 2011న జన్మించిన వైభవ్ వయస్సు పరంగా చూస్తే 2030 అండర్-19 ప్రపంచ కప్ వరకు అర్హత ఉంది. కానీ బీసీసీఐ అమలు చేస్తున్న నియమాల కారణంగా మరో ఎడిషన్‌లో ఆడే అవకాశం ఉండదు. 2016లో బీసీసీఐ వర్కింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయం ప్రకారం.. భారత్ తరపున ఒకసారి అండర్-19 ప్రపంచ కప్‌లో పాల్గొన్న ఆటగాడు వయస్సు పరంగా అర్హత ఉన్నప్పటికీ మళ్లీ ఆ టోర్నమెంట్‌లో ఆడకూడదు. అలాగే అండర్-19 లోకి వచ్చిన ఆటగాళ్లు గరిష్టంగా రెండు సీజన్లు మాత్రమే అండర్-19 క్రికెట్ ఆడేలా నిబంధనలు రూపొందించారు. గతంలో వయస్సు మోసాలకు సంబంధించిన సమస్యలను నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. అయితే ఈ రూల్ కు ముందు రవీంద్ర జడేజా, విజయ్ జోల్, అవేష్ ఖాన్, సర్ఫరాజ్ ఖాన్, రికీ భూయ్ వంటి ఆటగాళ్లు రెండు అండర్-19 ప్రపంచ కప్‌లలో పాల్గొన్నారు. కాబట్టి ఈ బీహార్ డైనమేట్ ఇకపై అండర్-19 వరల్డ్ కప్‌లో పాల్గొనలేదు.

## జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ

# బంపర్ ప్రమోషన్!



భారత మహిళా క్రికెటర్లకు బీసీసీఐ బంపర్ ఆఫర్ ప్రకటించింది. 2026 సీజన్‌కు సంబంధించి కొత్త సెంట్రల్ కాంట్రాక్ట్ జాబితాను సిద్ధం చేసింది. ఈసారి కాంట్రాక్ట్ పొందే ఆటగాళ్ల సంఖ్యను 16 నుంచి 21కి పెంచుతూ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యంగా యువ సంచలనం జెమిమా రోడ్రిగ్స్ దశ తిరిగింది. ఆమె ప్రదర్శనకు మెచ్చిన బీసీసీఐ, జెమిమాను ఏ-గ్రేడ్‌లోకి ప్రమోట్ చేస్తూ జీతాన్ని భారీగా పెంచింది. భారత బ్యాటింగ్ వెన్నెముక జెమిమా రోడ్రిగ్స్‌కు బీసీసీఐ ఈసారి పెద్ద పీట వేసింది. గతంలో గ్రేడ్-బీ లో ఉన్న ఆమెను, ఇప్పుడు గ్రేడ్-ఏ కి ప్రమోట్ చేసింది. దీంతో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మలతో పాటు జెమిమా కూడా ఏడాదికి రూ.50 లక్షల పారితోషికాన్ని అందుకోనుంది. వరుస విజయాలతో దూసుకుపోతున్న జెమిమాకు ఇది తగిన గుర్తింపు అని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు గ్రేడ్-బీ లో షెఫాలీ వర్మ, రిచా ఘోష్‌లతో పాటు స్నేహ్ రాణా ప్రమోషన్ పొంది చోటు సంపాదించుకున్నారు. వీరికి ఏడాదికి రూ.30 లక్షలు లభిస్తాయి. ఈ ఏడాది కాంట్రాక్ట్ జాబితాలో అత్యంత ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. ఏడుగురు కొత్త ఆటగాళ్లకు తొలిసారి సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కింది. ప్రతికా రావల్, క్రాంతి గౌడ్, శ్రీ చరణి, కాశీ గౌతమ్ వంటి యువ ఆటగాళ్లు గ్రేడ్-సీ లోకి ఎంట్రీ ఇచ్చారు. ఈ గ్రేడ్‌లో ఉన్న 13 మంది ప్లేయర్లకు ఏడాదికి రూ.10 లక్షల చొప్పున బోర్డు చెల్లిస్తుంది. అయితే సీనియర్ ప్లేయర్ పూజా వస్త్రాకర్, యువ సంచలనం శ్రేయాంక పాటిల్ మాత్రం తమ కాంట్రాక్టులను కోల్పోవడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. గాయాల కారణంగా దూరమైన హర్లీన్ డియోల్ మళ్ళీ జాబితాలోకి రావడం విశేషం. కాంట్రాక్ట్ మనీతో పాటు మ్యాచ్ ఫీజులను కూడా బీసీసీఐ పటిష్టంగా అమలు చేస్తోంది. మహిళా క్రికెటర్లకు పురుషులతో సమానంగా మ్యాచ్ ఫీజులు ఇస్తున్న సంగతి తెలిసిందే. టెస్ట్ మ్యాచ్ ఆడితే రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20 మ్యాచ్‌లకు రూ.3 లక్షల చొప్పున ఒక్కో మ్యాచ్‌కు లభిస్తాయి. ఐపీఎల్ వల్ల ఇప్పటికే ఆర్థికంగా బలోపేతమైన మహిళా క్రికెటర్లకు, ఈ కొత్త కాంట్రాక్టులు మరింత ఊతాన్ని ఇస్తాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

# సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని



ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న అనిల్ రావిపూడి

శివాజీ – లయ ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఫిబ్రవరి 12 నుంచి ఈటీవీ విన్ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నా సినిమాలో హీరోలే నాకు దేవుళ్లు. వాళ్లను అలానే చూస్తాను. ఈ సినిమాలో లయ కొత్తగా కనిపించనున్నారు. శివాజీ సినిమాను ఎంత ప్రేమిస్తారో అందరికీ తెలిసిందే. 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని' అందరినీ నవ్విస్తుంది. ఈ ఈవెంట్‌కు పిలవడం కోసం శివాజీ ఫోన్ చేసినప్పుడు ఒక మాట చెప్పాడు. 'ఈసారి జాగ్రత్తగా మట్లాడతాను' అని చెప్పారు. కచ్చితంగా వస్తానన్నాను' అని అనిల్ రావిపూడి అన్నారు. ఈ సినిమా నవ్విస్తుందా.. భయపెడుతుందా? అనగా..నవ్విస్తా.. భయపెడుతుంది. చివరి వరకూ ఉత్కంఠ ఉంటుందని శివాజీ అన్నాడు. 50ఏళ్ల పూర్తవుతున్న సందర్భంగా నిర్మాతగా మారే అవకాశాలు ఏమైనా ఉన్నాయా? అంటే.. అనిల్ రావిపూడి హీరోగా చేస్తే.. నేను నిర్మాతను అవుతా. ఎందుకంటే అనిల్ మల్టీటాలెంటెడ్ అని కితాబునిచ్చారు. నా కెరీర్ పూర్తయిందని అనుకున్నాను. ఆ సమయంలో ఓటీటీ వచ్చింది. అలా మరోసారి నా కెరీర్ ఊపందుకుంది. నా 30 ఏళ్ల కెరీర్‌లో నేను నటించిన అన్ని సినిమాలు హిట్ అయ్యాయి. 99 శాతం విజయం సాధించాయని శివాజీ అన్నాడు. నేను ఈ పాత్ర గురించి చెప్పినప్పుడు ఇలా ఉంటుందని అనుకోలేదు. తన కుటుంబం కోసం ఏమైనా చేసే పాత్ర ఇది. అందుకే అలా అనిపిస్తుంది. సెకండ్ ఇన్నింగ్స్ మొదలుపెట్టాక మీరు అనుకున్న పాత్రలు రావడం లేదనే బాధ ఏమైనా ఉందా? సక్సెస్ ఉంటే ప్రతి మనిషికి కచ్చితంగా ఎనర్జీ వస్తుంది. ఆడియన్స్‌కు మన నటన నచ్చుతుంది అని అర్థం అవుతుంది.



# 'ధురంధర్' బ్యూటీ షాకింగ్ రియాక్షన్!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ ఆయేషా ఖాన్ 'ధురంధర్'లో 'షరారత్' సాంగ్‌తో ఫుల్ పాపులారిటీ దక్కించుకుంది. సెన్సేషన్ క్రియేట్ చేసిన ఈ అమ్మడు ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉంది. వరుస అవకాశాలు అందుకుంటోంది. తాజాగా, ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ బ్యూటీ, తనను స్టార్ డాన్సర్లు నోరా ఫతేహి, తమన్నా భాటియాతో పోల్చడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. సోషల్ మీడియాలో తనను వారిద్దరితో పోలుస్తూ వస్తున్న రీల్స్‌ను తాను చూశానని, అయితే వారితో తనను పోల్చుకోవడం అస్సలు నచ్చదని క్లారిటీ ఇచ్చింది. ''నోరా, తమన్నా అద్భుతమైన మహిళలు. నోరా స్టేజ్ పెర్ఫార్మెన్స్, ఎనర్జీ చూస్తుంటే నాకు ఆశ్చర్యం వేస్తుంది.. తను చేసేది నేను ఎప్పటికీ చేయలేను'' అంటూ నోరాపై తనకున్న గౌరవాన్ని చాటుకుంది. ఇక తమన్నా గురించి మాట్లాడుతూ.. ''తమన్నా ఎప్పటి నుంచో ఇండస్ట్రీలో ఉంది. ఎన్నో గొప్ప పనులు చేస్తోంది. 'ఆజ్ కీ రాత్' సాంగ్‌లో ఆమెను చూసి నేను ఫిదా అయిపోయాను. నేను ఇండస్ట్రీకి కొత్త, ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉంది'' అని ఆయేషా చెప్పుకొచ్చింది. ఎవరైనా తనను వారితో పోల్చితే తనకు సంతోషం కలగదని, వారి జర్నీ వేరని స్పష్టం చేసింది. అదే విధంగా తన కో-స్టార్ క్రిస్టల్ డిసౌజాతో మనస్పర్థలు ఉన్నాయనే వార్తలను కూడా ఆమె కొట్టిపారేసింది. తామిద్దరం అప్పుడప్పుడు కలుస్తూనే ఉంటామని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా ఆయేషా ఖాన్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో సంచలనంగా మారాయి.




# గ్లోబల్ బ్యూటీకి మరో బంపర్ ఆఫర్

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియన్ సినిమా బాక్సాఫీస్‌పై దండయాత్రకు సిద్ధమైంది. అటు టాలీవుడ్, ఇటు బాలీవుడ్ నుంచి భారీ ప్రాజెక్టులతో ఆమె వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' తో ఆమె టాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈ సినిమాలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో కనిపించనుండగా, ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచేశాయి. ఇదిలా ఉంటే.. తాజాగా, ప్రియాంక చోప్రాకు సంబంధించిన మరో హాట్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. బాలీవుడ్ సూపర్ హీరో ఫ్రాంచైజీ 'క్రిష్-4'లో ఆమె లీడ్ రోల్‌లో కనిపించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మళ్లీ ప్రియాంకనే హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లు సమాచారం. హృతిక్-ప్రియాంక జోడీగా గతంలో వచ్చిన 'క్రిష్' సిరీస్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న నేపథ్యంలో, అదే మ్యాజిక్‌ను మరోసారి రిపీట్ చేయాలనే ఆలోచనతో మేకర్స్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాతో చాలా ఏళ్ల విరామం తర్వాత ప్రియాంక చోప్రా బాలీవుడ్‌లో గ్రాండ్ కంబ్యాక్ ఇవ్వనుంది.




# సిద్ధూ జొన్నలగడ్డ కొత్త చిత్రం

టాలీవుడ్ స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ కొత్త సినిమాను ప్రారంభించాడు. శనివారం ఫిబ్రవరి7 ఆయన పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ అందింది. ప్రస్తుతం సరైన హిట్లు లేక సతమవుతున్న సిద్ధు తన తదుపరి చిత్రాన్ని దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే (ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ ఫేమ్) తో చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ క్రేజీ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం 'ప్రొడక్షన్ నెం. 40'గా పిలుస్తున్న ఈ సినిమాకు సంబంధించి త్వరలోనే మరిన్ని వివరాలను చిత్రబృందం వెల్లడించనుంది. సిద్ధు తనదైన శైలిలో మరోసారి వెండితెరపై మ్యాజిక్ చేయడానికి సిద్ధమవుతున్నారని ఈసారి బాక్సాఫీస్ వద్ద బ్లాస్ట్ ఖాయమని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తూ సిద్ధుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. సితార బ్యానర్‌లో సిద్ధుకి ఇది హ్యాట్రిక్ సినిమా కావడం విశేషం

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131